

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

స్వాతంత్ర ఫలాలు దేశంలో పేదవారు పొందాలి, ముఖ్యంగా దళిత జాతికి అందాలనే ఉద్దేశంతో బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారు. "స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 30 సంవత్సరాల పాటు వివిధ పార్టీలకు సేవకులు గానే దళిత వర్గాలు మిగిలాయి. 1982 నుండి దళితులకు అవకాశాలు వచ్చాయి. ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత దళిత వర్గానికి అందులో ముఖ్యంగా మాదిగ వర్గాలకి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అవకాశాలు లభించాయి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## రాయలసీమలో చరిత్ర సృష్టించిన

# యువగళం





# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

స్వాతంత్ర్య ఫలాలు దేశంలో పేదవారు పొందాలి. ముఖ్యంగా దళిత జాతికి అందాలనే ఉద్దేశంతో బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారు. "స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 30 సంవత్సరాల పాటు వివిధ పార్టీలకు సేవకులు గానే దళిత వర్గాలు మిగిలాయి. 1982 నుండి దళితులకు అవకాశాలు వచ్చాయి. ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత దళిత వర్గానికి అందులో ముఖ్యంగా మాదిగ వర్గాలకి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అవకాశాలు లభించాయి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# నేను మాదిగ... టిడిపి మాదిగా!

- చంద్రబాబును సీఎంను చేసుకుందాం... మాదిగల వాటా సాధించుకుందాం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా మాదిగల ఆత్మీయ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు
- టీడీపీ గెలుపు... మాదిగల గెలుపు అంటూ మారుమోగిన నినాదాలు
- దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడి, ఆత్మస్థైర్యం నింపిన పార్టీ టీడీపీ
- తరతరాలుగా దోపిడికి గురైన మాదిగలను ఆర్థికంగా, రాజకీయంగా, చైతన్యవంతుల్ని చేసిందే టీడీపీ
- మాదిగలను భయపెట్టే సత్తా జగన్‌కు లేదు
- వచ్చే ఎన్నికల్లో మాదిగల పౌరుషం ఏంటో చూపిస్తాం



5,8,11 లో

## నెల్లూరు జిల్లాలో...

# లోకేష్‌కు బ్రహ్మరథం







### జనసునామీని తలపించిన యువగళం పాదయాత్ర

### కంభం అటవీ ప్రాంతంలో 3 కి.మీ. మేర స్తంభించిన ట్రాఫిక్

ఆత్మకూరు: రాయలసీమలో రికార్డులు బద్దలు గొట్టి 125వరోజు (మంగళవారం) సాయంత్రం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం లోకి అడుగుపెట్టిన యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు కనీవినీ ఎరుగని రీతిలో స్పందన లభించింది.నెల్లూరు జిల్లాకుచెందిన నాయకులు. కార్యకర్తలు, అభిమానులు కంభం అటవీప్రాంతంలో వేలాది వాహనాల్లో తరలివచ్చి యువనేతకు అపూర్వ స్వాగతం పలికారు.అంతకుముందు బద్వేలు నియోజక వర్గ శివార్లలో లోకేష్‌కు రాయలసీమ టిడిపి ముఖ్యనేత లు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీమ నేలను ముద్దాడిన యువనేత భావోద్వేగానికి గురయ్యారు. సుదీర్ఘ పాదయాత్రలో తనకు సహకరించిన


- మిగతా వివరాలు 3వ పేజీలో



### తుదిశ్వాస వరకు పార్టీ విధేయుడిగా కొనసాగిన దయాకర్‌రెడ్డి

10 లో

మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపు... జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు



11 లో

### మిషన్ రాయలసీమతో రుణం తీర్చుకుంటా!

చైతన్యరథం

# రాయలసీమలో చరిత్ర సృష్టించిన యువగళం పాదయాత్ర

జనగళమే యువగళమై మహోద్యమంగా సాగిన యువగళం పాదయాత్ర రాయలసీమలో చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు మరే నేత చేయని విధంగా యువనేత నారా లోకేష్ మారుమూల గ్రామాలను సైతం స్పృశిస్తూ లక్షలాది మంది ప్రజలను కలుసుకొని వారి కష్టాలు తెలుసుకున్నారు. యువగళంలో భాగంగా నారా లోకేష్ రాయలసీమలో 124రోజుల పాటు 44 అసెంబ్లీ నియోజకర్గాలు, 108 మండలాలు, 943 గ్రామాల మీదుగా 1587.7 కి.మీ. మేర పాదయాత్ర సాగించారు.

(2018లో అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్ ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా రాయలసీమలో 68రోజుల పాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 930.3 కి.మీ. మేర పాదయాత్ర చేశారు).

నారా లోకేష్ రాయలసీమలో చిత్తూరు 45 - 577 (14), అనంతపురం 23 - 303 (9), కర్నూలు 40 - 507 (14), కడప 16 - 200.7 (7), మొత్తం 44 - 124 - 1587.7 కి.మీ.

జగన్ రాయలసీమలో చిత్తూరు 23 - 291.4 (10), అనంతపురం 20 - 279.4 (9), కర్నూలు 18 - 263 (7), కడప 7 - 93.8 (5), మొత్తం 31 - 68 - 930.3 కి.మీ.

124రోజుల సుదీర్ఘ పాదయాత్రలో యువనేత లోకేష్‌కు వివిధవర్గాల నుంచి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై 2,228 రాతపూర్వక వినతిపత్రాలు అందాయి.

## మిషన్ రాయలసీమ ద్వారా అభివృద్ధికి శ్రీకారం

కనీవినీ ఎరుగని విధంగా యువగళం పాదయాత్రలో సుమారు 20లక్షలమంది ప్రజలు భాగస్వాములయ్యారు. సీమ ప్రజల కష్టాలను దగ్గరగా చూసిన యువనేత లోకేష్ కడపలో 7-6-2023న మిషన్ రాయలసీమను ప్రకటించారు. సీమ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, వాటర్ గ్రిడ్ పథకం ద్వారా సీమలోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు, హార్టీకల్చర్ హబ్‌గా. సీమ జిల్లాలను ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్పు. పెద్దఎత్తున కంపెనీలు తీసుకొచ్చి స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన. బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్లను వినియోగించుకొని పారిశ్రామిక అభివృద్ధికి కృషి. రాయలసీమలో పెద్ద ఎత్తున ఉన్న మైనింగ్ పరిశ్రమను



మరింతగా ప్రోత్సాహం. మైనింగ్ లో కేవలం రా మెటీరియల్ ఉత్పత్తి మాత్రమే కాకుండా ఫైనల్ ప్రొడక్ట్ తయారీ వరకూ పూర్తి వాల్యూ చైన్ మొత్తం రాష్ట్రంలో ఏర్పాటు. స్పోర్ట్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా రాయలసీమ. రాయలసీమలో స్పోర్ట్స్ యూనివర్సిటీ. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, టైగర్ ఏకో టూరిజం ఏర్పాటు. తద్వారా గిరిజనులు, చెంచులకు ఉపాధి అవకాశాలు, ఎంతో మంది స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు. అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో మిషన్ రాయలసీమ ద్వారా సీమప్రజల కన్నీళ్లు తుడుస్తానని, అలాచేయని నాడు కడప నడిబొడ్డున నన్ను నిలదీయవచ్చని చెప్పిన ధీరుడు యువకెరటం నారా లోకేష్.

## అక్రమార్కులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న యువనేత

రాయలసీమలో అడుగుపెట్టనీయం అన్న వైసిపి ముష్కరమూకలకు నాలో ఉన్నది రాయలసీమ రక్తమే. క్లైమోర్ మైన్లకే భయపడని కుటుంబం కోడికత్తి బ్యాచ్‌కి భయపడతామాఅంటూ ధీటైన సమాధానమిచ్చారు. కడపలో అవినీతి అనకొండలుగా మారిన ఎమ్మెల్యేల అక్రమాలు, కబ్జాల బాగోతాన్ని బట్టబయలుచేసి, అక్రమార్కులకు కంటిమీద కునుకులేకుండా చేశారు. ప్రజల మనసు గెలుచుకున్నపుడే నారా లోకేష్ నాయకుడు లోకేష్ అవుతాడు, ప్రజల భవిష్యత్ జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత నాపై ఉందంటూ చెప్పిన మాటలు లోకేష్ నిజాయితీకి నిలువుటద్దంగా నిలుస్తాయి. కడప స్టీల్ ప్లాంట్, గండికోట, అన్నమయ్య డ్యామ్ నిర్వాసితులకు పరిహారం వంటి హామీలతో కడప జిల్లా ప్రజల మనసు గెలుచుకున్నారు. రాజకీయ ప్రత్యర్థి అయినా నల్లకాల్వలో వైఎస్ఆర్ స్మృతివనం వద్ద నివాళులర్పించి పెద్దలను గౌరవించాలన్న సంస్కారాన్ని చాటారు నారా లోకేష్. మొత్తమ్మీద గత రికార్డులను బ్రేక్ చేస్తూ 124రోజులపాటు రాయలసీమలో ప్రభంజనంలా సాగిన యువగళం పాదయాత్ర అరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు మనోధైర్యం, భరోసా కల్పించింది.









చైతన్యరథం

# నెల్లూరు జిల్లాలో లోకేష్‌కు బ్రహ్మరథం





సీమప్రజలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ శివార్లలో భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో కంభం అటవీప్రాంతం జన సునామీని తలపించింది. యువనేత నెల్లూరుజిల్లాలోకి అడుగుపెట్టగానే ఆనందంతో నినా దాలు చేస్తూ కేరింతలు కొట్టిన కార్యకర్తలు భారీఎత్తున బాణాసంచా కాల్చుతూ హోరెత్తించారు. శాసనసభ్యులు ఆనం రాంనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు గిరిధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, బీద రవిచంద్రయాదవ్, బొల్లినేని వెంకటరామారావు, కంభం విజయరామిరెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, కొమ్మి లక్ష్మణ్నాయుడు, ఆనం వెంకట రమణారెడ్డి, తాళ్లపాక రమేష్ రెడ్డి, కాకర్ల సురేష్, మాలేపాటి సుబ్బానాయుడు, తాళ్లపాక అనూరాధ, ఆనం రంగమయూర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో వేలాదిమంది కార్యకర్తలు యువనేతకు ఎదురేగి స్వాగతించారు.నెల్లూరు జిల్లా బోర్డర్ లోకి అడుగుపెట్టడానికి కార్యకర్తలు పాదయాత్ర దారిలో 101 కొబ్బరికాయలు కొట్టి యువనేతను ఆహ్వానించారు.భారీ గజమాలలతో యువనేతను సత్కరించి. రోడ్డుపై పూలవర్షం కురిపించారు. యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాకు చేరుకున్న నేపథ్యంలో భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో 3కి.మీ.లకు పైగా వాహనాలు, కార్యకర్తలతో రహదారి కిక్కిరిసిపోయింది.పాదయాత్రకు అనూహ్యరీతిలో తరలివచ్చిన జనసందోహంతో పార్టీ నాయకులు ఉక్కిరిబిక్కిరయ్యారు.యువగళం పాదయాత్ర కంభం అటవీ ప్రాంతం నుంచి కదిరినాయుడుపల్లె వద్ద ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది.





## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### ఇలాంటి అరాచక ప్రభుత్వాన్ని చూడలేదు

నాకు 11 ఏళ్లుగా ఒంటరి మహిళ పెన్షన్ వస్తోంది. నేను వైసీపీకి ఓటేశానని తెలిసినా గతంలో నాకు సంక్షేమ పథకాలు తొలగించలేదు. జగన్ పాలన నచ్చక పంచాయతీ ఎన్నికల్లో టీడీపీకి వేశాను. ఆ తర్వాత పెన్షన్ తొలగించారు. ఇంటిపట్టా జాబితాలో నుండి కూడా నా పేరు తొలగించారు. టెక్నికల్ ప్రాబ్లెమ్ ఉంది. పెన్షన్, ఇంటిపట్టా రెండూ ఇస్తామన్నారు. ఏడాది నుండి అదే మాట చెప్తున్నారు తప్ప ఇవ్వడం లేదు. మగదిక్కు లేని నా లాంటి మహిళపై ఓటు వెయలేదన్న కారణంతో ఇబ్బంది పెట్టడం అన్యాయం. ఇలాంటి అరాచక ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు.

-శ్యామలరాణి, మర్రిపాడు.

### కాంట్రాక్ట్ పనులు ఆపేసి వ్యవసాయం చేస్తున్నా!

2019 వరకు కాంట్రాక్టు పనులు చేసేవాణ్ణి. ఈ ప్రభుత్వం వచ్చాక బిల్లులు ఇచ్చే పరిస్థితి కన్పించకపోవడంతో కాంట్రాక్టు పనులు చేయడం మానుకుని వ్యవసాయం చేస్తున్నా. పత్తి పంటకు సరైన ధరలేదు. ధాన్యానికి కూడా ధర ఉండటం లేదు. రైతుభరోసాలో ఎరువులు, పురుగుమందులు ఇవ్వడంలేదు. రైతులకు అవసరమైనవి ఇవ్వకుండా రైతు భరోసా కేంద్రాలు పెట్టి ఉపయోగం ఏంటి? డ్రిప్ సబ్సిడీ, బీమా లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మీ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయదారులను ఆదుకోండి.

- ఈశ్వరయ్య, అనంతసాగరం


పాదయాత్ర హామీ ఏమైంది జగన్ రెడ్డి?

2

తేది : 20-11-2017
స్థలం : కర్నూలు జిల్లా, బేతంచర్ల మం॥, డోన్
హామీ : ప్రతి ఆపరేషన్ ఉచితం




నేడు

ఉచిత ఆపరేషన్‌ల హామీ అమలు కాలేదు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ సేవలను ప్రైవేట్ ఆస్పత్రులు నిలిపివేశాయి.

మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

చైతన్యరథం

## వైసిపి ప్రజాప్రతినిధులకు

# మిషన్ రాయలసీమ ఛాలెంజ్




రాయలసీమలో పాదయాత్ర ముగించిన యువనేత నారా లోకేష్ రాయలసీమలోని వైసిపి ప్రజాప్రతినిధులకు సవాల్ విసిరారు. 49 మంది వైసిపి ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు కలిసి 57 మంది రండి... నేను ఒక్కడినే వస్తా.సీమకు ఎవరి హయాంలో మేలు జరిగిందో చర్చకు మేము సిద్ధం. నాలుగేళ్లలో జగన్, వైసిపి కి చెందిన 49 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు సీమకు చేసింది ఏమీ లేదు. ఒక్క ప్రాజెక్టు పూర్తి చెయ్యలేదు. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. బద్వేలు క్యాంప్ సైట్ బయట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ముందు సెల్ఫీలు దిగిన లోకేష్ వైసిపి నేతల వ్యవహారశైలిని తూర్పార బట్టారు. క్యాంప్ సైట్ ముందు టిడిపి హయాంలో పూర్తి చేసిన ప్రాజెక్టులు, సీమ కు వచ్చిన కంపెనీల లిస్ట్ ప్రదర్శిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మేము చేసింది ఎంతో చూపించాం. మీరు చేసింది ఎంతో చెప్పే దమ్ముందా అంటూ జగన్ కు సవాల్ విసిరారు. మిషన్ రాయలసీమ కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీల తో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ముందు లోకేష్ సెల్ఫీ దిగారు. గతంలో సీమ ని అభివృద్ధి చేసింది మేమే. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మిషన్ రాయలసీమ లో భాగంగా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటానని యువనేత లోకేష్ స్పష్టం చేశారు.


















చైతన్యరథం

# నేను మాదిగ... తెలుగుదేశం మాదిగా

నేను మాదిగ... తెలుగుదేశం మాదేగా... టీడీపీ గెలుపు... మాదిగలగెలుపు... చంద్రబాబును సీఎంను చేసుకుందాం... మాదిగల వాటా సాధించుకుందాం... నినాదాలతో మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం దద్దరిల్లింది. మాదిగల డప్పు మోతలు... కాలి గజ్జల సవ్వడులతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. మంగళవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్.ఎస్ రాజు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ మాదిగల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలలు నుంచి తరలివచ్చిన మాదిగ సోదరులతో పార్టీ కార్యాలయ ప్రాంతం పసుపు శోభ సంతరించకుంది. మొదటిగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు... వారి సేవల్ని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించుకుంటామని ముక్తకంఠంతో నినదించారు. పార్టీలో మాదిగలు మళ్లీ కీలక పాత్ర పోషించనున్నారని పలువురు మాదిగ నేతలు స్పష్టం చేశారు. మాదిగలంతా ఐక్యంగా పనిచేసి టీడీపీని గెలిపించాలని పిలుపు ఇచ్చారు. రానున్న రోజుల్లో మాదిగలకు కీలక పదవులు ఇస్తామని, వర్గీకరణకు సహకరిస్తామని, కార్పొరేషన్ల విషయం లోనూ మాదిగలకు పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియచేసేందుకు మండుటెండలను కూడా లెక్కచేయకుండా మాదిగ సోదరులు వేలాదిగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్ రాజు, పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు తదితర నేతలు మాట్లాడుతూ చంద్రబాబు తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్లనే గతంలో నాలుగు సంవత్సరాలు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఫలితాలను అనుభవించిన విషయాన్ని మాదిగ సోదరులు ఎవరూ మర్చిపోలేదన్నారు. మాదిగ లకు మొట్టమొదటిగా ఆర్థికశాఖ మంత్రి ఇచ్చి, తెలంగా ణలో దుర్మార్గమైన పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మాదిగలకు స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన వ్యక్తి దివంగత నేత ఎన్టీఆర్ అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు రాజకీయంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా మాదిగల పక్షాన నిలబడిన నేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయనను మరోసారి గెలిపించి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మాదిగలపై ఉందన్నారు.



## మాదిగలకు జరుగుతున్న నష్టం చూస్తే ఆవేదన కలుగుతోంది

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

స్వాతంత్ర ఫలాలు దేశంలో పేదవారు పొందాలి. ముఖ్యంగా దళితజాతికి అందాలనే ఉద్దేశంతో బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారు. దేశంలోని రాజకీయ పార్టీలు అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసిన సందర్భాలు లేవు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 30 సంవత్సరాల పాటు పార్టీలకు సేవకులుగానే దళిత వర్గాలు మెలిగాయి. పార్టీల జెండాలు మోయడానికే పరిమితమయ్యాం. ఓటేసే యంత్రాలుగా మాత్రమే మిగిలాం. ఇతరుల పాలనలో దళితులకు గౌరవం దక్క లేదు. 1982 నుండి దళితులకు అవకాశాలు వచ్చాయి. ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత దళి త వర్గానికి అందులో ముఖ్యంగా మాదిగ వర్గాలకి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎన్టీ రామా రావు దళితులకు అందులో మాదిగలకు అవకాశం కల్పించారు. టిడిపిని అంటిపెట్టుకొని ఉన్న పార్టీలు బలహీన వర్గాలే 42 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో టీడీపీ దళితులకు సమ న్యాయం చేసింది. 42 సంవత్స రాల పాటు దళితులు అందులో మాదిగలు టీడిపిని భుజాన ఎత్తుకొని మోశారు. తెలుగుదేశంపార్టీ సామా జిక న్యాయం చేస్తూ వచ్చింది. ఎన్టీ రామారావు మొదలు కొని చంద్రబాబు నాయుడు వరకు తెలుగుదేశం పార్టీ దళితులకు సామాజిక న్యాయం చేస్తూ వచ్చింది. ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఆలోచనతో తెలుగుదేశం పార్టీ పనిచేసింది. తెలుగుదేశంపార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది. అధికారంలోకి వచ్చాక మాదిగలకు దామాషా ప్రకారం రాజకీయంగా, ఆర్థికంగా అందరికి అన్ని అవకాశాలు కల్పిస్తుంది. ఈ విషయం చంద్రబాబునాయుడు స్పష్టంగా మాటిచ్చారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తాం. మాదిగల అంద రూ గెలవాలంటే ముందు తెలుగుదేశంపార్టీ గెలవాలి. అందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. మేం చేసిన అభివృద్ధిపై చర్చించడానికి మా పార్టీ సిద్ధంగా ఉంది. వైసీపీ పాల నలో దళితులకు తీరని అన్యాయం జరుగుతోంది. ఎంతోమంది రాష్ట్రాన్ని పరిపాలించారు జగన్ లాంటి వారు రాలేదు. నాలుగు సంవత్సరాలు దళితులపై జరిగిన దాడులు అన్నీ, ఇన్నీ కావు. దళితులకు చెందిన భూములను అక్రమంగా దోచుకున్నారు. వైసీపీ అక్రమాల కు, అన్యాయాలకు అదుపులేకుండా పోయింది. మాదిగ లకు కలుగుతున్న నష్టం చూస్తే ఆవేదన కలుగుతోంది. నేడు రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు. అన్ని వర్గాలను నాశనం చేశాడు. ఏపీని చూసి ఇతరులు అసహించు కుంటున్నారు. జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయి. ప్రతిరోజు రోజులు లెక్క పెట్టుకుంటున్నాడు. 300 రోజులు మాత్రమే జగన్ ముఖ్యమంత్రిగా ఉంటాడు. ఏ వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల వారిని ఇబ్బందులు చేశాడు. ఈ దరిద్రుడు ఎప్పుడు పోతాడా? అని జనం ఎదురుచూస్తున్నారు. ఈ శని ఎప్పుడు వదులుతుందా అని అనుకుంటున్నారు. కొత్త పాలన ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. చంద్రబాబును జగన్ ధనవంతుడు అనడం వ్యంగంగా ఉంది. జగన్ మాటలు నమ్మే పరిస్థితులు లేవు. న్యాయానికి, అన్యాయానికి యుద్ధం జరుగుతోందని సంగనాచి మాటలు మాట్లాడు తున్నాడు. జగన్ పేదవాడు అంటున్నాడు. దేంట్లో పేదవాడు?. పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు. నిజం మాట్లాడనే మాట్లాడడు. నాకు టీవీ లేదంటాడు, పేపర్ లేదంటాడు. బంగ్లా లేదంటాడు? సాక్షి పేపర్ ఎవరిది? సాక్షి టీవీ ఎవరిది?. జగన్ తన సోషల్ మీడియాలో మహిళల్ని ఎంతగానో అసహ్యంగా చూపారు.

(మిగతా వివరాలు 8వ పేజీలో)



## మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ టీడీపీనే

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

ఈ రోజు తెలుగుదేశం ప్రాగణమంతా మాదిగలతో నిండి ఉంది. తిన్నా... తినకపోయినా క్రమశిక్షణకు మారుపేరు నామాదిగ జాతి. మండుటెండలను లెక్కచేయకుండా వచ్చారంటే.. ..నేను మాదిగ తెలుగుదేశం మాదిగల పార్టీ అని చెప్పడానికి ఇదే ఉదాహరణ. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మనందరి ప్రియతమ నేత నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేయటానికి వచ్చాం. గతంలో సామాజికంగా దగపడ్డ జాతికి న్యాయం చేయాలని వర్గీకరణ కోసం సోదరుడు మంద కృష్ణ ఉద్యమం చేశారు. ఆ ఉద్యమ ఫలితాలు గత ప్రభుత్వంలో అనుభవించాం అది మనందరికి తెలుసు. తెలుగుదేశం పార్టీలో మాదిగలు మళ్లీ కీలక పాత్ర పోషించడం జరుగుతుంది. మా ఉనికిని మేము కాపాడుకోవడానికి మాకు తెలుగుదేశం పార్టీలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని చంద్రబాబు నాయుడుని కోరాం. మాదిగలకు కీలక పదవులు ఇవ్వాలి. జీవో నెం.25 నూటికి నూర్లుపాళ్లు అమలు చేయాలని చంద్రబాబు నాయుడుని కోరాం. ఆయన దానికి అంగీకరించి వర్గీకరణకు సహకరిస్తామని చెప్పారు. కార్పొరేషన్ల విషయంలో కూడా మాదిగలకు పెద్దపీట వేస్తానని చెప్పడంతో మనము ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ మహా కార్యక్రమం ఏర్పాటు చేశాం. మాదిగలంతా ఐక్యంగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి. మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ తప్ప వేరే రాజకీయ పార్టీ లేదు. ఎన్టీఆర్ హయాం నుంచి చంద్రబాబు నాయుడు హయాం వరకు పార్టీలో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తూనే ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో కురుక్షేత్రంలా మాదిగలు ముందుండి పల్నాటి యుద్ధంలో బాలచంద్రుడిలా ముందుండి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలి. రాష్ట్రంలో నా మాదిగ జాతికి అన్యాయం చేసిన జగన్‌రెడ్డి అంతు చూద్దామని కదిలి వచ్చిన నా మాదిగ జాతికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

చైతన్యరథం



# మిషన్ రాయలసీమ సూపర్ హిట్

## సీమ రికార్డులు బద్దలుకొట్టిన లోకేశ్ యువగళం పాదయాత్ర

## 124 రోజులుగా 44 నియోజకవర్గాల్లో 1587 కి.మీ. పాదయాత్ర

## "సీమ ప్రజలు, తెదేపా కార్యకర్తల్లో జోష్ తెచ్చిన యువనేత

రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా జనగళమే యువగళమై మహాప్రభంజనంలా సాగుతున్న నారా లోకేశ్ పాదయాత్ర రాయలసీమలో విజయవంతంగాముగిసింది. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారు. కుప్పం శ్రీ వరద రాజస్వామి పాదాల చెంతనుంచి జనవరి 27న యువ నేత లోకేష్ ప్రారంభించిన చారిత్మాత్మక యువగళం పాదయాత్ర ...124 రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ మేర సీమలో కొన సాగింది. లక్షలాదిమందిని నేరుగా కలుస్తూ, అనుక్షణం ప్రజల్లో మమేకమై కష్టాలు వింటూ. కన్నీళ్లు తుడుస్తానని భరోసా ఇస్తూ యువనేత చేస్తున్న పాదయాత్రకు రాయలసీమ ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. యువగళానికి ప్రజలనుంచి రోజురోజుకు పెరుగుతున్న మద్దతు అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉక్కుసంకల్పంతో సాగుతున్న యువగళం జైత్రయాత్రను అడ్డుకోవడం వారి తరం కాలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 45రోజులు-577 కి.మీ.లు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 23రోజులు-303 కి.మీ. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40రోజులు - 507 కి.మీ. ఉమ్మడి కడప జిల్లాలో 16రోజులు-200 కి.మీ. మేరకొనసాగింది.చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో అన్ని నియోజకవర్గాలను కవర్ చేయగా, అనంతపురంలో 9, కడప జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగింది. రాయలసీమలో 44 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 108 మండలాలు, 943 గ్రామాలమీదుగా యువనేత పాదయాత్ర కొనసాగింది.

### పదునైన ప్రసంగాలతో
## ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు



యువనేత లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకచోట బహిరంగసభ నిర్వహిస్తూ వాడి,వేడి వాగ్బాణాలతో రాయలసీమలో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. రాయల సీమలో యువగళం పాదయాత్ర సాగిన 44 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 41చోట్ల యువ నేత లోకేష్ బహిరంగసభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ప్రతి బహిరంగసభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్ట బయలు చేస్తుండటంతో అధికారపార్టీ నేతలకు ముచ్చె మటలు పడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏంచేస్తామని స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుతున్న తీరు ప్రజలను ఆకట్టుకుంది.మరోవైపు లోకేష్ చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పలేని వైసిపి ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత విమర్శలతో ఎదురుదాడికి దిగుతున్నారు.

### ఉమ్మడి కడప జిల్లాలో
## హోరెత్తిన యువగళం

అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో యువగళం పాదయాత్ర 16రోజులపాటు హోరెత్తిచ్చింది. 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 200 కి.మీ.మేర నిర్వహించిన యువనేత పాదయాత్రకు పెద్దఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలు చెప్పుకున్నారు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, కడప, రాజంపేట, బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగింది. ఉమ్మడి కడప జిల్లాలో 16రోజుల పాదయాత్రలో 330మంది వివిధ సమస్యలపై యువనేతకు రాతపూర్వకంగా వినతిపత్రాలు సమర్పించారు. ఇవిగాకుండా వేలాదిమంది ప్రజలు నేరుగా యువనేతను కలిసి తాము పడుతున్న బాధలను చెప్పారు. తమవద్దకు వచ్చిన వారి సమస్యలను ఓపిగ్గా విన్న లోకేష్... మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చి, ముందుకు సాగారు.

### లోకేశ్
## యువగళం జయకేతనం

పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు పుట్టాయి. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా సాగిన లోకేష్ పాదయాత్ర తొలిదశ లక్ష్యసాధనలో సంపూర్ణంగా విజయం సాధించింది. 124రోజుల సుదీర్ఘ పాదయాత్రలో రాయలసీమ ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూసిన యువనేత లోకేష్ 7-6-2023న కడపలో "మిషన్ రాయలసీమ"ను ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో రాయలసీమకు తాము ఏం చేయబోతున్నామో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేశారు. నారా లోకేష్ పాదయాత్ర సీమ టిడిపి కేడర్ లో నూతనోత్తేజాన్ని నింపింది. ప్రజల కష్టాలను తెలుసుకోవడమేగాక కార్యకర్తల మనోగతాన్ని పసిగట్టిన లోకేష్ మీవెంట నేనున్నానంటూ భరోసా ఇచ్చి, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపారు. ప్రతి వందకిలోమీటర్లకు ఓ వరాన్ని ప్రకటిస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించడం. ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న బహిరంగసభల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేల అవినీతిని క్షేత్రస్థాయిలో ఎండగట్టడం, టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి, వైసిపి ప్రభుత్వంలోని వైఫల్యాలపై సెల్ఫీ ఛాలెంజ్‌లు విసరడం వంటివి జనబాహుళ్యంలోకి చొచ్చుకుపోయాయి. ప్రతిరోజూ వందలాదిమంది ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తమ సమస్యలు చెప్పడాన్ని పరిశీలిస్తే నాలుగేళ్ల రాక్షసపాలనలో జనం ఎంతలా బాధలుపడుతున్నారో అర్థమవుతోంది. రాయలసీమ ప్రజల కన్నీళ్లు తుడిచి రుణం తీర్చుకుంటానంటున్న యువనేత లోకేష్ నిజాయితీని గుర్తించిన సీమప్రజలు జేజేలు పలికారు.



చైతన్యరథం

# 'మిషన్ రాయలసీమ' సూపర్ హిట్



## రాయలసీమలో ప్రధాన సమస్యలు - యువనేత హామీలు

- రాయలసీమలో సాగు, తాగునీటి ప్రాజెక్టుల పూర్తి, వలసల నివారణ.
- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు
- హంద్రీనీవా, గాలేరు- నగరి పూర్తి.
- తుంగభద్ర హెచ్‌ఎల్ సి, ఎల్‌ఎల్ సి కాల్వల ఆధునీకరణ పూర్తి.
- రూ.1,986కోట్లతో ఆర్ డిఎస్ కుడికాల్వ పనులు పూర్తి.
- వాటర్ గ్రిడ్ ఏర్పాటు, ఇంటింటికీ తాగునీటి కుళాయి.
- తిరుపతిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు.
- 90శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్.
- మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు.
- ఉరవకొండ నియోజకవర్గంలో మెగా డ్రిప్ ప్రాజెక్టు పూర్తి.
- గ్రామ సచివాలయాలు, వాలంటీర్లను పంచాయితీలతో అనుసంధానం.
- పట్టు రైతులకు సిల్క్ సబ్సిడీ.
- కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ.
- ఆదోనిలో మిర్చియార్డు, కోల్డ్ స్టోరేజిల ఏర్పాటు.
- వేదవతి ప్రాజెక్టు పూర్తిచేసి సాగునీరు సరఫరా.
- కదిరి నియోజకవర్గం చినఎల్లంపల్లి వద్ద టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు.
- శింగనమల నియోజకవర్గం మార్తాడు వద్ద చీనీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు.
- ఎమ్మిగనూరులో మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు.
- ఆలూరు, పత్తికొండ, డోన్, బనగానపల్లి నియోజకర్గాలకు తాగునీరు అందించే గుండాల ప్రాజెక్టు నిర్మాణం.
- రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు సాగు, తాగు నీటిని అందించే జీడిపల్లి- భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపు పథకం పూర్తి.
- రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలంలో ఉంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మాణం.
- వైకాపా భూబకాసురులు కబ్జా చేసిన లేపాక్షి భూములని స్వాధీనం చేసుకుని, ఆ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు.
- కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు.
- గండికోట నిర్వాసితులకు పరిహారం, ఆర్ అండ్ ప్యాకేజి అమలు.
- రాజోలి ఆనకట్ట ముంపు బాధితులకు పరిహారం, పునరావాసం.
- కుందూ, పెన్నానది వరద కాల్వల పూర్తి.







చైతన్యరథం

# నేను మాదిగ... తెలుగుదేశం మాదిగా





**మాదిగల రాజకీయ వేదిక టీడీపీ : ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్ రాజు**

మాదిగలు, అరుంధీతీయుల ఆత్మగౌరవాన్ని మొట్టమొదట కాపాడిన వ్యక్తి అన్న నందమూరి తారాక రామారావు.. రెడ్డి, నాయుడు, యాదవ, శాస్త్రి, శర్మ, గౌడ, భూపతి ఎవరు పెళ్లిళ్లు చేసుకున్న ఆత్మగౌరవంతో తలెత్తి ఆరుంధతి నక్షత్రాన్ని దర్శించుకుంటారు. అటువంటి అరుంధతీయుల ఆత్మగౌరవాన్ని మొట్టమొదట గుర్తించి మాదిగలకు అండగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్. మాదిగలకు మొట్టమొదటిగా ఆర్థికశాఖ మంత్రి ఇచ్చి, తెలంగాణలో దుర్మార్గమైన పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మాదిగలకు స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాటి నుంచి నేటి వరకు రాజకీయంగా ఎన్ని అడ్డంకులు ఎదురైన మాదిగల పక్షాన నిలబడినంటువంటి నేత నారా చంద్రబాబు నాయుడు. సామాజిక న్యాయం కోసం, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగల వాట కోసం అనేక మంది పోరాటాలు చేసి అశువులు బారి, అక్రమ కేసుల్లో చిక్కుకున్న వారికి అండగా నిలబడి సామాజిక న్యాయాన్ని అమలు చేసింది తెలుగుదేశమే... మాదిగ ఉప కులాలకు దాదాపు 30 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుది. చెప్పులు కుట్టుకునే చర్మకారులకు, డప్పు కళాకాకారులకు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదటిగా పెన్షన్? అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుది. గత ప్రభుత్వంలో అమలు చేసిన చర్మకారులకు, డప్పు కళాకాకారుల పెన్షన్ విధానంలో ఈ ప్రభుత్వంలో అనేక మందికి తొలగించి దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారు. మాదిగలకు టీడీపీ ప్రభుత్వంలో పెద్ద మాదిగగా జీవో 25 తెచ్చి, వర్గీకరణకు అనేక ఆటంకాలు ఉన్నప్పటికీ తన పరిధిలోనే సంక్షేమ కార్యక్రమలాకు వర్గీకరణ అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. 25జీవోను సక్రమంగా అమలు చేసిన ఘనత నక్కా ఆనంద్‌బాబుకే దక్కింది. టీడీపీ ఆవిర్భావం నుంచి అత్యధికంగా రాజకీయ నాయకులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఉన్నత అధికారులను తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశం. మాదిగలకు సముచిత స్థానం కల్పించిన చంద్రబాబు నాయుడుకు అండగా మాదిగల పార్టీ మన పార్టీ టీడీపీ అంటూ ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పోరాటం చేస్తోంది సైతం మాదిగలే. టీడీపీకి మాదిగలు కృతజ్ఞతగా ఉండాల్సిన అవసరం ఉంది.టీడీపీకి అన్ని విధాలా అండగా ఉండి.. వచ్చే ఎన్నికల్లో మాల, మాదిగలు కలిసి చంద్రబాబును ముఖ్యమంతిని చేసుకుందాం.. మనకు దక్కాల్సిన వాటాను మనం సాధించుకుందాం."

**2024 ఎన్నికల్లో పార్టీని గెలిపించాలి : స్వామిదాస్**

తరతరాలుగా యుగయుగాలు దోపిడికి గురైన జాతి నా మాదిగ జాతి. పశువులు చర్మంతో చెప్పులు కుట్టుకునే జాతిని రాజకీయంగా, ఆర్థికంగా చైతన్యం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఊరికి దూరంగా ఉండే మాదిగలకు సమాజంలో సముచిత స్థానం కల్పించి రాజకీయంగా పలు ఆవకాశాలు కల్పించడం జరిగింది. మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించడంతో పాటు కీలకమైన రెవెన్యూ శాఖ అప్పగించిన ఘనత టీడీపీది. మాదిగలకు పెద్దపీట వేస్తానని చంద్రబాబునాయుడు మహానాడు సాక్షిగా చెప్పడం మాదిగల అభివృద్ధికి శుభసూచికం. లోకేష్ యువగళం పాదయాత్రను చూస్తుంటే అధికార పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. మనమంతా మన జాతిని చైతన్యవంతం చేసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశాన్ని గెలిపించుకుందాం.

**మాదిగలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే ఈరన్న**

తెలుగుదేశం పార్టీ పట్ల మాదిగలకు ఎంతప్రేమ ఉందో ఈ రోజు స్పష్టంగా అర్దమవుతుంది.ఈ రాష్ట్రంలో దళితులపై ముఖ్యమంత్రి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడు. మాదిగలు ఐక్యంగా ఉండి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఆర్థికంగా,సామాజికంగా మాదిగల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీయని తెలియజేస్తున్నాను.

**మేనమామ అంటూ మాదిగలను మోసం చేశాడు జగన్ : టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎలిక్షన్‌బాబు**

"భారతదేశంలో ఏ పార్టీ, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దళితుల అభ్యున్నతి కోసం పాటుపడింది చంద్రబాబు ఒక్కడే. పేదవాడి కష్టం, కన్నీళ్ల నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది. పేదవాడు అంటే మాదిగ అని చెప్పుకునే పరిస్థితి అధికారపార్టీ కల్పించింది. జగన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ నిధులను దారిమళ్లించి దోచుకుంటున్నాడు. ఎస్సీలకు మేనమామ అని చెప్పి మాయమాటలతో వారిని మోసగిస్తున్నాడు. అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తర్వాత దళితబిడ్డను అమర్‌నాథ్‌ని ఆర్థికశాఖ మంత్రిని చేశారు. పేదవాడు గుడిసెలో ఉండకూడదు పక్కా గృహాల్లో ఉండేలా చేసింది టీడీపీ. చంద్రబాబునాయుడు మాదిగలు చదువుకుంటే తప్ప చేతి వృత్తులతో అభివృద్ధి చెందరని విదేశీ విద్యపథకాన్ని ప్రోత్సహించి దళిత బిడ్డలను విదేశాలకు పంపారు. 27 సంక్షేమ పథకాలు ఇచ్చి దళితులను ప్రోత్సహించి జాతిని చైతన్యం చేసిన వ్యక్తి మన చంద్రన్న... బడి పిలుస్తుంది అనే పథకం ద్వారా మాదిగ పల్లెలో అరుంధతి కాలనీలో పిల్లల్ని బడికి దగ్గర చేసింది టీడీపీ ప్రభుత్వామే. దళితులు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని గ్రామాల్లో రెండు గ్లాసులు పద్ధతి ఉందని జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా దళితులకు న్యాయం చేశారు. జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సమయంలో ప్రతి మాదిగ పల్లెకు వచ్చి దళితులంతా నాకు మేనమామలు అని సంభోదించారు. నన్ను ఒక్కసారి ముఖ్యమంత్రి చేయండి మిమ్మల్ని అత్యున్నతమైన స్థానంలో ఉంచుతానని చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు రాకముందే ఒక దళితుడిని అభ్యర్థినిగా ప్రకటించింది తెలుగుదేశం పార్టీ" అని ఎలిక్షన్ బాబు వెల్లడించారు.

**మాదిగలకు న్యాయం టీడీపీతోనే సాధ్యం : మద్దిపాటి వెంకటరాజు**

మాదిగ జాతిలో పుట్టినందుకు నేను గర్వపడుతున్నాను. గతంలో మా నాన్న అంటుండే వాడు. మాదిగ అంటే మాదేగా... విశ్వసానికి ప్రతిరూపంగా సంభోదించే వారు. నేడు రాష్ట్రంలో దళితులకు ప్రత్యేకంగా మాదిగలకు అన్యాయం జరుగుతున్న మాట వాస్తవం. ఆత్మీయ సమావేశం ఎందుకు పెట్టుకున్నామో ఒక్కసారి ఆలోచన చేసుకుందాం. రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారు. కులాల మధ్య సమానత్వం లేకపోవడం ముఖ్యంగా గమనిస్తూ ఉన్నాం. రిజర్వేషన్లు అమలు చేస్తే వాటి మీద కూడా కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. మాదిగలకు న్యాయం చేయాలంటే ఒక్క టీడీపీ పార్టీతోనే సాధ్యమవుతుంది. తెలుగుదేశం 2019లో దారుణ ఓటమి సరిచూసిన తరువాత రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు ఎప్పటికప్పుడూ సమీక్షించుకుంటూ పెద్దలు చంద్రబాబు, అచ్చెన్నాయుడు సహకారంతో ముందుకు వెళ్లాం. టీడీపీ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ పార్టీ కోసం నిరంతరం కృషి చేసింది. దళితులేనని గొప్పగా చెప్పుకుంటున్నాను. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారు.

**జగన్ పాలనలో అధికంగా నష్టపోయింది మాదిగలే : పెల్లి మాణిక్యరావు**

1982,83 నాటికి ఈ రాష్ట్రంలో మాదిగ జాతి చెప్పు కుట్టుకునే దగ్గర, డప్పుకొట్టుకునే దగ్గర ఉందన్నది స్పష్టంగా అర్థమవుతుంది. ఈరాష్ట్రంలో ఎన్నో ఉద్యమాలు పుట్టాయి. ఆరుంధతి ఉద్యమం, దండోరా ఉద్యోమం కాని కేవలం మాదిగలకు రాజకీయ చైతన్యం తెచ్చింది మాత్రం తెలుగుదేశం పార్టీనే. ఈ రాష్ట్రానికి ఒక రాక్షసుడు ముఖ్యమంత్రి అయ్యాడు. దీనికి ముందుగా నష్టపొయ్యేది

(మిగతా వివరాలు 11వ పేజీలో)





# అధికారానికి అంతిమ ఘడియలు సమీపిస్తున్నాయని ఆర్తనాదాలు!

తన అధికారానికి అంతిమ ఘడియలు సమీపించడాన్ని తట్టుకోలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పై అక్కసు, ఆక్రందన,ఆక్రోశం వెళ్లగక్కుతూ ఆర్తనాదాలు చేస్తున్నారు. పరిపాలన చేతకాక ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ప్రతిపక్షాల పై,పత్రికల పై విరుచుకుపడుతున్నారు. చేతకాని పాలన పై ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో సహనం కోల్పోయి అసహనంతో ప్రతిపక్ష నాయకుడు పై పిచ్చి కూతలతో చిందులు తొక్కుతున్నారు.ఆత్మస్తుతి పరనింద మనిషి పతనానికి దారితీస్తాయి అన్న వాస్తవాన్ని జగన్ గుర్తించాలి.పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో విద్యా కానుక కిట్లను పంపిణీ చేసిన సందర్భంగా జరిగిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ మూసివేయడానికి సిద్ధంగా ఉన్న టీడీపీ దుకాణం అని, పక్క రాష్ట్రంలోని మేనిఫెస్టోను తీసుకొచ్చి దానిని బిస్‌బెలా బాత్‌గా వండుతున్నారని, మనం అమలు చేసి చూపిన పథకాలను కిచిడీ చేసి పులిహోర వండే కార్యక్రమం చేస్తున్నారని, రాయలసీమ డిక్లరేషన్ అని చెబుతున్న చంద్రబాబు 14ఏళ్లు సీఎంగా గాడిదలు కాశారా? బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, గ్యాస్ సిలెండర్‌ల డిక్లరేషన్ అంటున్న ఆయన పదవిలో ఉండగా గాడిదలు కాశారా అంటూ చంద్రబాబు పై జగన్ రెడ్డి విషం కక్కారు. చంద్రబాబు జీవితమే మోసం, అబద్ధమని, ఆయనది పెత్తందారీ మనస్తత్వం, పేదలకు వ్యతిరేకం.14 సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబు పేరు చెబితే ఏ ఒక్క సంక్షేమ పథకమూ గుర్తుకు రాదు వెన్నుపోట్లు, కుట్ర, మోసం, దగా గుర్తుకొస్తాయి అంటూ తన అసమర్థ పాలన పై పరదాలు కప్పడానికి చానా కష్టపడ్డారు జగన్.కానీ 14 సంవత్సరాలు చంద్రబాబు ఏం చేసారో అజ్ఞాన అడ్డ గాడిదలకు ఎలా కనిపిస్తుంది? ఎవరి దుకాణం మూసి వెస్తారో కొద్దీ నెలల్లో ప్రజలు తెలుస్తారు.దారుణంగా చంద్రబాబు ను తిట్టి పోస్తున్న జగన్ రెడ్డి నాలుగేళ్లుగా రాష్ట్రానికి చేసిన ఒక్క ఘనకార్యం ఏమిటో చెప్పుకోలేని దుస్థితి.నాలుగేళ్లుగా అవినీతి గాడిదలు కాయడం తప్ప నీవు చేసిన మేలు ఏమిటీ అంటున్నారు ప్రజలు. సర్వం సోత్కర్ష-పరనింద తప్ప రాష్ట్రానికి ఒరగ బెట్టింది ఏమిటో చెప్పుకోలేని జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు పై దిక్కుమాలిన ఆరోపణలు చేస్తున్నారు. మోసానికి, దగాకు, కుట్రలకు, గొడ్డలి వేట్లకు ఎవరు బ్రాండ్ అంబాసిండర్లో ప్రజలకు అర్ధం అయింది. జగన్ చెప్పేవి అన్నిఆయనకే వర్తిస్తాయని జగన్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలి.సానుభూతి ద్వారా రాజకీయాల్లో రాజకీయ లబ్ది పొందడం కొరకు అనుంగులతో కోడి కత్తి తో గీయించుకోవడం, బాబాయిని గొడ్డలి వేట్ల తో చంపించడం జగన్ చరిత్ర అని జనానికి తెలిసి పోయింది. తన ప్రభుత్వానికి అంతిమ ఘడియలు సమీపిస్తున్నాయని జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నట్లు బటన్ నొక్కుడు సభల్లో ఆయన ప్రసంగాల ధోరణి గమనిస్తే అర్ధం అవుతుంది. ఆయన పిచ్చి పీక్స్‌కు చేరింది. జగన్ రెడ్డిలో నిరాశా నిస్పృహాలు పరాకాష్టకు చేరాయి. అందుకే, తాను ముఖ్యమంత్రిని అన్న విషయం విస్మరించి విద్యాకానుక సభల్లో విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి నాలుగు మంచి మాటలు చెప్పాల్సిన చోట రాజకీయాలు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మీడియాపై ఆయన నోరు పారేసుకోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం.ప్రతి పక్షాలు అన్ని ఏకమవుతున్నాయని పదే.పదే ఏడవడం అంటే ఎంత ఓటమి భయంతో వణికి పోతున్నారో అర్ధం అవుతుంది.తాము ఏంతో చేశామని,ప్రజలంతా తమ వైపే వున్నారని గప్పాలు కొడుతున్న జగన్ రెడ్డికి రాష్ట్రంలో విపక్షాలు అంతా ఒక్కటైతే మాత్రం మీ కెందుకు అంత భయం. ఓటమి భయంతోనే పదే.పదే ప్రతిపక్షాల పై,మీడియా పై ఎదురు దాడి చేస్తున్నారు. రాష్ట్రంలో జగన్ పనితీరు దొంగే-దొంగ అన్నట్లు వుంది. మీ పరిపాలన బ్రమ్మా%శీ%డం అయితే రాష్ట్రంలో వ్యవసాయం,పరిశ్రమలు,ఐటీ, ఇరిగేషన్ ఇలా ఏ రంగాన్నిబాగు చేశారో ముఖ్యమంత్రి స్వేత పత్రాలు విడుదల చేసి వాస్తవాలు ప్రజల ముందు ఉంచే ధైర్యం ఉందా ?ఎదురుదాడి,అబద్దాలు,ఆరోపణలు,మసిపూసి మారేడు కాయచేసే అభూతకల్పనలు జగన్ సొంతం. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటినా ఇంకా ప్రతి అంశాన్ని చంద్రబాబు పైకి నెట్టి తప్పించుకొంటున్నారు.పరిపాలన చేతకాక డైవర్షన్ రాజకీయం చేస్తున్నారు.జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకుల రాజకీయ జీవితం అంతా చంద్రబాబు పై పడి ఏడవటమే?జగన్ ప్రతిపక్షంలో ఉండగా మరియు,సీఎం అయిన తర్వాత ప్రతి అంశాన్ని చంద్రబాబు పైకి నెట్టడమే జగన్ బతుకంతా. అబద్దాల పునాదుల పై అధికారంలోకి వచ్చి ప్రతి విషయానికి చంద్రబాబే కారణం అంటూ తన బాధ్యత నుండి వైదొలుగుతున్నారు.అధికారం ఇస్తే ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత నాదే అన్నజగన్ నేడు ప్రతి సమస్యకు చంద్రబాబును భాధ్యుడను చెయ్యడం జగన్ దిక్కుమాలిన రాజకీయాలకు నిదర్శనం. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి ప్రభుత్వ సంపద అయిన గనులను, ఇతర సహజ వనరులను చేజిక్కించుకుని జేబులు నింపుకోవడం గొప్ప పాలన ఎలా అవుతుంది? తానూ అమలు చేసి చూపిన పథకాలను కిచిడీ చేసి పులిహొర వండే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా ప్రజాధనాన్ని పథకాల పేరిట పంచిపెట్టడం ఘనకార్యం ఎలా అవుతుంది? పాత పథకాలకే పేర్లు మార్చి, పద్ధతి మార్చి చేస్తున్న పంపకాల విషయం పక్కన పెడితే. నాలుగేళ్లలో రాష్ట్రానికి మేలు చేసే ఒక్క పనంటే ఒక్క పని చేశామని చెప్పగలిగే స్థితిలో మీరు ఉన్నారా జగన్ రెడ్డీ? మీ పేటీఎం బ్యాచ్ వాడుతున్న భాషకు, మీరు వాడుతున్న భాషకు తేడా ఉందా? భయంతో కూడిన నిరాశ, నిస్పృహాలు మనస్సులో అలుము కొన్నప్పుడు ఎవరికైనా వారి నిజ స్వరూపం బయటకు వస్తుంది. ఆ విధంగానే ఇప్పుడు జగన్ రెడ్డి నిజ రూపం కూడా బయటకు రావడంతో సహనం కోల్పోయి అసహనంతో ప్రతిపక్ష నాయకుడు పై పిచ్చి కూతలతో చిందులు తొక్కుతున్నారు. ఈ నాలుగేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు విద్యారంగంపై రూ.60.329 కోట్లు ఖర్చు చేశామని గొప్పలు చెప్పారు. కానీ సెకండరీ విద్యలో జాతీయ సగటు కంటే అధికంగా డ్రాపౌట్‌లు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నట్లు వెల్లడి అయింది. 2021-22 విద్యా సంవత్సరంలో డ్రాపౌట్ల జాతీయ సగటు 12.6 శాతం ఉండగా, అంతకంటే చాలా ఎక్కువగా 16.7 శాతం ఏపీలో నమోదవడం ఆందోళన కలిగించే అంశం. 2023-24 విద్యా సంవత్సరానికి సమగ్ర శిక్ష కార్యక్రమం అమలుపై చర్చించేందుకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పీఏబీ ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశాల మినిట్స్ నుంచి సమాచారం వెల్లడి అయింది.ఈ వివరాల ప్రకారం ఏపీ సహా ఏడు రాష్ట్రాల్లో జాతీయ సగటు కంటే అధిక డ్రాపౌట్‌లు నమోదయ్యాయి. విద్యా రంగంపై వేలకోట్లు ఖర్చు చేస్తుంటే జాతీయ సగటు కంటే అధికంగా డ్రాపౌట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు ఎక్కువ ఉన్నాయో జగన్ రెడ్డి సమాదానం చెప్పాలి. రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి దయనీయంగా తయారు అయింది. జగన్ పనితీరుకు తగ్గట్లు గానే చదువుల నాణ్యతా నేలబారుగా వుంది. ఏది ఏమైనా ఎన్నికల గాలి వాన వస్తుందని తన అధికారానికి అంతిమ ఘడియలు సమీపించడాన్ని తట్టుకోలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు పై అక్కసు, ఆక్రందన,ఆక్రోశం వెళ్లగక్కుతూ ఆర్తనాదాలు చేస్తున్నారు. అవినీతి, అరాచకంపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా చేసిన ఆరోపణలపై జగన్ రెడ్డి ఎందుకు సమాధానం చెప్పలేదు?



నీరుకొండ ప్రసాద్




## యువగళానికి కడపలో అనూహ్యమైన ప్రజాదరణ

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులరెడ్డి



నారా లోకేష్ చేపట్టిన యువగళం ఒక అపూర్వ ఘట్టమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అర్.శ్రీనివాసులరెడ్డి అన్నారు. జమ్మలమడుగు నుంచి బద్వేల్ వరకు కడప జిల్లాలో సాగిన యాత్రలో ప్రతి చోటా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్య మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాయలసీమ మూడు జిల్లాలతో పోలిస్తే కడప జిల్లాలో ప్రజలు బ్రహ్మరథం పట్టారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల అవినీతిపై లోకేష్ జనం ముందు బట్ట బయలు చేస్తే వైసీపీ నేతలు వణికి పోయారని, లోకేష్ ప్రసంగాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఇది చూసి ఓర్వలేక ఎంపీ అవినాష్‌రెడ్డి పచకబారు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మా నాయకుడు లోకేష్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. కడప జిల్లాలో లోకేష్‌కు వచ్చిన ప్రజాదరణ చూసి వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు.

చైతన్యరథం

# తుదిశ్వాస వరకు పార్టీ విధేయుడిగా కొనసాగిన దయాకర్‌రెడ్డి

## మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపు... ◆ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు

టీడీపీ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధి కారణంగా హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 1958 ఆగస్టు 18న తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా నర్వ మండలం, పర్కాపూర్ గ్రామంలో జన్మించిన దయాకర్‌రెడ్డి.... బీఎస్సీ వరకు చదువుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. 1989లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లా అమరచింత నియోజకవర్గం (ప్రస్తుతం దేవరకద్ర నియోజకవర్గం) నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొల్లికొదురు వీరారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. అనంతరం 1994లో 44,963 ఓట్ల మెజారిటీతో, 1999లో 22,307 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొల్లికొదురు వీరారెడ్డిపై గెలిచారు. 2009లో టీడీపీ అభ్యర్థిగా మక్తల్ నుంచి నుంచి పోటీచేసి గెలుపొందారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు అందించారు. దయాకర్‌రెడ్డి భార్య సీత కూడా టీడీపీ నుంచి 2002లో మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్‌గా పనిచేశారు. 2009లో దేవరకద్ర నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ విధంగా దంపతులిద్దరూ ఒకే సమయంలో ఎమ్మెల్యేలుగా ఉండటం విశేషం. దంపతులిద్దరికీ టీడీపీతో మంచి అనుబంధం ఉంది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో టీడీపీ ప్రాభవం తగ్గుతున్న సమయంలోనూ చాలా కాలం వీరిద్దరూ పార్టీలోనే కొనసాగారు. చివరికి దయాకర్‌రెడ్డి దంపతులు గతేడాది ఆగస్టులో టీడీపీకి రాజీనామా చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే పార్టీని వీడాల్సి వస్తుందని కన్నీళ్లు పెట్టుకున్నారు. వీరిద్దరు కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరిగినా.. ఆ తర్వాత ఏ పార్టీలో చేరలేదు. ఇద్దరు నేతలు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇంతలో దయాకర్‌రెడ్డి అనారోగ్యానికి గురై మంగళవారం తుదిశ్వాస విడిచారు. దయకర్‌రెడ్డి మృతికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతో సహా పలువురు పార్టీ నేతలు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.











# దయాకర్‌రెడ్డి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు



మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతికి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. దయాకర్ రెడ్డి తెలుగుదేశంపార్టీ నుంచి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న దయాకర్‌రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ప్రాణాలు విడిచారు. దయాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు చంద్రబాబు తన సానుభూతి తెలియజేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ... సమర్థుడైన నాయకుడుగా దయాకర్ రెడ్డిపేరు తెచ్చుకున్నారని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.



మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

–నారా లోకేష్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

### మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి మృతి బాధాకరం



మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి బాధాకరం. పార్టీకీ ఆయన చేసిన సేవలు ఎనలేనివి. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలందించారు. దయాకర్‌రెడ్డి తెలంగాణ ఉద్యమం సమయంలోనూ సీమాంధ్రులతో తోడ బుట్టిన సోదరుడిలా వ్యవహరించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

- ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

### కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి కలిచివేసింది



తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను. ఎన్టీఆర్ అనుంగు శిష్యుడు. క్రమశిక్షణకు మారుపేరు కొత్తకోట. తెలంగాణలో, ప్రత్యేకించి మహబూబ్ నగర్ జిల్లాలో టిడిపి బలోపేతానికి విశేష కృషి చేశారు. జిల్లాలో 2 నియోజకవర్గాల నుంచి 3సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం విశేషం. కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి కలివివేసింది. వ్యక్తిగతంగా, పార్టీపరంగా మాకెంతో సన్నిహితుడు. ఆయన మృతితో గొప్ప స్నేహితుడిని, సన్నిహిత సహచరుడిని కోల్పోయాం..కొత్తకోట కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

- మాజీ ఎంపి కంభంపాటి రామమోహనరావు,
తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి
(తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి)

### ఆత్మీయుని కోల్పోయినందుకు బాధగా ఉంది



టీడీపీ సీనియర్ నాయకులు, మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. దయాకర్‌రెడ్డి కుటుంబంతో నాకు ఎంతో సన్నిహితం ఉంది. వారు నాకు మంచి మిత్రులు. ఆత్మీయుని కోల్పోయినందుకు బాధగా ఉంది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.

- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

చైతన్యరథం

# మిషన్ రాయలసీమతో రుణం తీర్చుకుంటా!

**రాయలసీమ ప్రజానీకానికి లోకేష్ కృతజ్ఞతలు**

యువగళం పాదయాత్రలో తనను ఆదరించిన రాయలసీమ ప్రజానీకానికి యువనేత నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో నాలుగేళ్ల అరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా నేను చేపట్టిన యువగళం పాదయాత్ర తొలి మజిలీని మీ అందరి ఆశీస్సులతో విజయవంతంగా పూర్తి చేయగలిగాను. 124రోజులపాటు నిర్వహించిన సుదీర్ఘ పాదయాత్రలో నాతోపాటు యువగళం బృందాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ రాయలసీమ ప్రజలు మాపై చూపిన ఆదరాభిమానాలను జీవితంలో మరువలేను. అడుగడుగునా సీమ ప్రజల కష్టాలను నేరుగా చూశాక తీవ్ర మనోవేదనకు గురయ్యాను. రాయలసీమ బిడ్డగా ఈ ప్రాంతంలో నెలకొన్న సాగు, తాగునీటి సమస్య, నిరుద్యోగం, వలసల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని నిర్ణయించుకున్నాను. అధికారంలోకి వచ్చిన వెంటనే



మిషన్ రాయలసీమ ద్వారా మీ కన్నీళ్లు తుడిచి రుణం తీర్చుకుంటానని యువగళం సాక్షిగా మాట ఇస్తున్నాను.ఎంతటి గడ్డు పరిస్థితుల్లోనైనా ప్రత్యర్థులకు ఎదురొడ్డి నిలబడే పోరాట స్ఫూర్తిని మీ నుంచి పొందిన నేను లక్ష్యాన్ని చేరుకునేవరకు విశ్రమించబోనని లోకేష్ పేర్కొన్నారు.











**లోకేష్ కలిసిన పడమటి నాయుడుపల్లి గ్రామస్తులు**

ఆత్మకూరు నియోజకవర్గం పడమటి నాయుడుపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మెట్టప్రాంతమైన మర్రిపాడు మండలానికి సోమశిల ప్రాజెక్టు ద్వారా నీరందించాలన్న ఉద్దేశంతో 2013లో ఆనం రాంనారాయణరెడ్డి నేతృత్వంలో అప్పటి సిఎం కిరణ్ కుమార్ రెడ్డి దివంగత ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కాల్వకు శంకుస్థాపన చేశారు. పేజ్ -1 లో పడమటి నాయుడుపల్లిలో రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. సుమారు 10 సంవత్సరాలైనప్పటికీ గ్రామంలోని పొలాలు, ఇళ్లకు ఎటువంటి పరిహారం అందించలేదు, పనులు కూడా ప్రారంభం కాలేదు.ముంపు ప్రాంతమనే సాకుతో మా పంచాయితీలో అధికారులు ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదు.పదేళ్లుగా మా పంచాయితీ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.మీరు అధికారంలోకి వచ్చాక హైలెవల్ కాల్వ పనులు ప్రారంభించి, నిర్వాసితులకు పరిహారం అందించేలా చూడండి.రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

గత నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాగునీటి ప్రాజెక్టులపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారు.సోమశిల ముంపు బాధితులకు సుదీర్ఘకాలంగా పరిహారం అదించకపోవడం దురదృష్టకరం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్‌ను పూర్తిచేస్తాం.సోమశిల ప్రాజెక్టు నిర్వాసితులకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని అందజేస్తాం.

# నేను మాదిగ... తెలుగుదేశం మాదిగా

మాదిగలేనని గుర్తుచేస్తున్నా. మాదిగలకు రాజకీయంగా ఆర్థికంగా చైతన్యం అవ్వాలంటే కేవలం అది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని తెలియజేస్తున్నాను.

**దళితుల అభ్యున్నతి కో సమే పి 4 విధానం : వర్ల కుమార్ రాజా**

బడుగు, బలహీనవర్గాల కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ. పూలే, అంబేడ్కర్, బాబుజగ్జీవన్‌రాం ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్న పార్టీ టీడీపీ. చెప్పులు కుడుతూ... పల్లకి మోస్తున్న మాదిగలకు రాజకీయంగా పల్లకి ఎక్కించిన పార్టీ తెలుగుదేశం. దళితుల అభ్యున్నతి కోసం నారా చంద్రబాబునాయుడు పి4 అనే ఫార్ములా తీసుకొచ్చారు. పేదలను ధనికులుగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మాదిగలు రెండు సార్లు డప్పులు కొట్టాలి... మొదటి సారి జగన్‌రెడ్డి గద్దెదింపిన రోజు... రెండవసారి నారా చంద్రబాబునాయుడు సీఎం అయ్యాక విజయోత్సవ డప్పు కొట్టాలి అని కుమార్ రాజా కోరారు.

**మాదిగల ద్రోహి జగన్ రెడ్డి : ముప్పిడి వెంకటేశ్వరరావు**

తెలుగుదేశం పార్టీ ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దళితులకు ఒక్క సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ... మిగతా కులాల్ని అణిచివేసిన పరిస్థితులు చూశాం. అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన తరువాతనే దళితులలో మాదిగ సామాజిక వర్గానికి అత్యంత ప్రధాన్యత కల్పించారు. మాదిగలకు రాజకీయంగా, ఆర్థికంగా నిలబడేలా కృషి చేశారు. ఒక లాయర్, ఒక ఇంజనీర్ గా, ఒక డాక్టర్‌గా దళితులు అభివృద్ధి సాధించారంటే అది కేవలం టీడీపీ పార్టీ ద్వారానే అనే విషయాన్ని గ్రహించాలి. రాజ్యాంగానికి అనుగుణంగా పరిపాలన అందించిన వ్యక్తి చంద్రబాబు. మాదిగల ద్రోహిగా జనగ్ రెడ్డి చరిత్రలో నిలిచిపోవడం ఖాయం. నాలుగేళ్లలో 27 సంక్షేమ పథకాలు రద్దు చేసి దళితుల గొంతు కోశారు. మాదిగలకు డప్పు కళాకారులకు, చర్మకారులకు పింఛన్లు అందించిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు.

**2024 ఎన్నికల్లో మాదిగలు కీలక పాత్ర పోషించాలి : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రమణయ్య**

మాదిగల వ్యతిరేక పార్టీ వైసీపీ. మాదిగలకు టీడీపీ వ్యతిరేమని జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పడూ తప్పుడు ప్రచారం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో పదవులు అనుభవించిన వారంతా వైసీపీకి తొత్తులుగా మారిపోయారు. మన పార్టీ అధికారంలో ఉన్నా, లేకపాయినా మాదిగలకు అండగా నిలిచి సమస్యలపై పోరాటం చేస్తోంది. 2024లో జరగనున్న ఎన్నికల యుద్ధంలో మాదిగలు కీలకపాత్ర పోషించి వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలపాలని కోరుతున్నాను.

**మాదిగల చైతన్యం కోసం పాటుపడిన పార్టీ టీడీపీ : మానుకొండ శివప్రసాద్**

మాదిగల్ని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసింది నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలి. బాబా సాహెబ్ అంబేడ్కర్ రిజర్వేషన్లు కాకుండా 2004లో దళితుల కోసం ప్రత్యేక స్థానాలను కేటాయించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. 2014 తరువాత మాదిగల చైతన్యం కోసం పాటుపడిన పార్టీ టీడీపీ అని గుర్తుచేస్తున్నాను. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి దళిత సోదరుడు కృషి చేసి టీడీపీ ప్రభుత్వాన్ని విజయఢంకా మోగించాలి.

**చంద్రబాబుకు మాదిగ సోదరులు అండగా నిలివాలి : జగదీశ్వరావు**

మాదిగలతో తెలుగుదేశంకు అనుబంధం మరువలేనిది. మాదిగలంటే అరుంధతి వారసులమని గుర్తుచేశారు. యుగాలలో దేవతలకు కొమ్ముకాచిన కులం మన మాదిగ కులం. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాకుంటే ఎక్కువగా నష్టపోయేది మాదిగలే. 2024లో చంద్రబాబు నాయుడుని సీఎంగా గెలిపించుకునేంత వరకు మనం పార్టీకి అండగా ఉండాలి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

“ అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

– కోండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి



# రాష్ట్రంలో దోపిడీ రాజ్యం : మాజీ మంత్రి కోండ్రు




- అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న అధికార పార్టీ వారిపై చర్యలు తీసుకోవాలి
- వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో విధ్వంసకాండకు తెరలేపింది

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం చించినాడ గ్రామంలో చించినాడ లంక భూముల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దళితులు, బలహీన వర్గాలకు అఖిలపక్షం. ప్రజా సంఘాల సంఘీభావ సభ కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మాట్లాడుతూ లంక భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలు ఆపాలని, దళితులు, బి.సి.లు, పేదల లంకభూములకు రక్షణ కల్పించాలని, అక్రమ త్రవ్వకాలకు పాల్పడుతున్న అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలకొల్లు నియోజకవర్గం చించినాడ గ్రామానికి చెందిన గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న దళిత పేదలంక భూములను అధికారపార్టీ నాయకులు దోపిడీ ను అడ్డుకుని దళిత బిడ్డలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో విధ్వంస ఖాండకు తెరలేపారని మండిపడ్డారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులు బానిసలుగా మారారన్నారు. కేవలం నలుగురు రెడ్లతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే రాష్ట్రప్రభుత్వం కళ్ళు మూసుకుందని ఎద్దేవా చేశారు. ఎస్సీ,ఎస్టీల సాధికారత అంటే వారికి ఉపాధి అవకాశాలు వారి నివాస ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించడం, కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అలాంటి చర్యలేమీ చేపట్టడం లేదని కోండ్రు ఆరోపించారు. జగన్ వచ్చాక ఏకంగా 100 సంక్షేమ పథకాలు రద్దుచేశారని,అందులో 27 పథకాలు దళితులకు చెందినవేనన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ ప్రజా స్వేచ్ఛను హరిస్తున్నారాన్నారు.ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కనుమరుగైందన్నారు. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు. చట్టబద్ధమైన హక్కులు దళితులకు అందకుండా చేసిన దిక్కుమాలిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. అందరికీ ముద్దులు పెట్టి, ఒక్క చాన్స్ అని అడిగి, ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని, ఎస్సీల ఇళ్లలో ఇద్దరు పిల్లలుంటే ఒక్కరికే అమ్మ ఒడి ఇస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పేదల ఇళ్లలో, ఎస్సీల ఇళ్లలో ఎంత మంది పిల్లలు ఉన్నా ఉన్నత స్థాయి విద్యను అందించిందన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్ అంబేద్కర్‌కు నిజమైన వారసుడని కోండ్రు అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులేమయ్యాయని కోండ్రు ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దళితులు హాయిగా ఉన్నారని,వారిపై ఎలాంటి దాడులు జరగలేదని గుర్తు చేశారు.వైసీపీ ప్రభుత్వంలో మాత్రం దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. అట్రాసిటీ కేసులు దళితులను పీడించే వారిపైన పెట్టాలి కానీ, వైసీపీ మాత్రం ఆ చట్టాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా, దళితులపైనే కేసులు పెడుతోందని కోండ్రు ఆరోపించారు.

## టీడీపీ నాయకులపై దాడిని ఖండించిన కోళ్ల లలిత కుమారి





విజయనగరం జిల్లా జామి మండలం, చింతాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, టీడీపీ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్వారపూడి బాలాజీ పైన, తన సోదరుడు ద్వారపూడి వేంకటరమణలతో గ్రామంలో ఉన్న రామాలయం వద్ద నువ్వుల పంట విషయంపై గ్రామ సర్పంచ్, వైసీపీ నాయకులు వాగ్వాదానికి దిగడంతో తాను (ద్వారపూడి బాలాజీ) అడ్డుకున్నానని ఆ సమయంలో తనపైన కూడా దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి వెంటనే స్పందించి భాదితుల చరవాణి ద్వారా అందిన వివరాలు జామి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎస్.ఐకి అందించారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు గ్రామంలోని భాదితులు ఇంటికి వచ్చి సేకరించి వెళ్లారు. కోళ్ల లలిత కుమారి బాధితులైన ద్వారపూడి బాలాజీ, ద్వారపూడి వెంకటరమణ, వారి కుటుంబసభ్యులను దాడి జరిగిన సంఘటనపైన కుణ్ణంగా అడిగితెలుసుకొని, దాడి జరిగిన ప్రదేశాలను, ధ్వంసం చేసిన వాటిని పరిశీలించినంతరం ద్వారపూడి బాలాజీ, వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. మీకు న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## దాడులకు పాల్పడిన వైసీపీ నేతలపై ఎస్టీ, ఎస్సీ కేసులు నమోదు చేయాలి

- టీడీపీ మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజా డిమాండ్ -



కొల్లిపర మండలం, పిడమర్రు గ్రామంలో ఇటీవల వైసీపీ నాయకులు చంద్రారెడ్డి అతని కుమారుడు అరుణ్ రెడ్డి దాడిలో గాయపడిన మండల టీడీపీ ఉపాధ్యక్షుడు వేమూరి మోహన్‌ను మంగళవారం మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గ కొల్లిపర మండల వైసిపి అధ్యక్షుడు చంద్రారెడ్డి అతని కొడుకు దౌర్జన్యానికి అంతులేకుండా పోయిందని, గ్రామాల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడంతో పాటు రౌడీయిజాన్ని చలాయిస్తున్నారు. వారి అక్రమాలను ప్రశ్నించిన మోహన్ రావుపై వైసీపీ నాయకులు దాడి చేయడం దుర్మార్గమని, అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొల్లిపర మండలంలో ఇసుక, బుస్సక మాఫియాని అడ్డుకోవాలన్నారు. మోహన్ రావుపై దాడికి పాల్పడిన వ్యక్తులపై హత్యయత్నం కింద కేసు నమోదు చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

## పాడేరులో భవిష్యత్‌కి గ్యారంటీ అవగాహన కార్యక్రమం



అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలో మండల అధ్యక్షులు కిలో పూర్ణ చంద్ర అధ్యక్షతన నిర్వహించిన భవిష్యత్‌కి గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాజు పాకాల నుండి ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించి కొరుబయలో నిర్వహించిన భవిష్యత్‌కి గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని వైసిపితో పాటు వివిధ పార్టీలకు చెందిన 500 కుటుంబాలకు పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలో ఆహ్వానించారు. రాష్ట్రానికి బాబు గ్యారెంటీ పాడేరు నియోజకవర్గం అని పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డిశ్వరి అన్నారు. కాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం గిరిజనులు అందరికీ సంక్షేమ ఫలాలతో పాటు గ్రామాల అభివృద్ధి చేసేది తెలుగుదేశం ప్రభుత్వంలోనేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి నారాయణ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పోలు పర్తి గోవిందరావు (గోవింద్ మాస్టర్) రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శులు సోమేలి చిట్టిబాబు,గబ్బాడ సింహాచలం,కొట్టగుల్లి రమేష్ నాయుడు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, అరకు పార్లమెంట్ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తప్పించుకుని తిరిగి, నేడు ఎన్నికల సమయం రాగానే పేద ప్రజలు గుర్తు వస్తున్నారా ?

- పరిటాల సునీత, మాజీ మంత్రి

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేతలు

**- 150 మందికి పైగా టిడిపిలోకి చేరిక -**



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని కొత్తూరు టిడిపి పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో టిడిపి నేతలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. మండలంలోని పెళ్లకూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నూతలపాటి ప్రసాద్ నాయుడు, చింతపూడి పంచాయతీకి చెందిన శాఖమూరి కృష్ణమ నాయుడు, చావాలి పంచాయతీ మాజీ సర్పంచ్ సిద్దలు నాయుడు మొత్తం మీద సుమారుగా 150 మందికి పైగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం వారికి టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నెలవల మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచుట కొరకు ఆయన అభిమానిస్తూ ఆదరించే ప్రతి ఒక్కరిని టిడిపిలోకి చేర్చుకుంటామని పిలుపునిచ్చారు.

# ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ పేరిట ఎమ్మెల్యే ఆర్కే కొత్త నాటకం

**- వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు అయిన నిరు పేదలు గుర్తు రాలేదా ?**
**- ఆరునెలల్లో పట్టాలిస్తామని ప్రజలను వంచించిన మోసగాడు ఆర్కే**
**- టీడీపీ అధికారంలోకి రాగానే పేదల ఇళ్లకు త్వరితగతిన పట్టాలు ఇస్తాం**
**- నియోజకవర్గంలోని పేదలందరికీ పూర్తి మౌలిక సదుపాయాలతో 20 వేల ఇళ్లు నిర్మించి ఇస్తాం**
**- మంగళగిరి టీడీపీ నేతల ధ్వజం**

ఎమ్మెల్యే ఆర్కేకు పేదలపై నిజంగా ప్రేమ ఉంటే వారు ఎక్కడ నివసిస్తున్నారో అక్కడే ఉచితంగా ఎలాంటి చెల్లింపులు లేకుండా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్ లో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తదితరులు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే ఆర్కే తాజాగా ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పేరుతో మరో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. ప్రభుత్వ భూములను అక్రమించుకున్న వారికి క్రమబద్దీకరణ పేరుతో డిసెంబర్ 31 వరకు గడువు ఇవ్వడంలో అంతర్యం ఏమిటని పశ్నించారు.

పేదలపై ప్రేమ ఉంటే వెంటనే ఎటువంటి రుసుము తీసుకోకుండా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. వైసీపీ నాయకులకు ఇన్నీ రోజులు గుర్తు రాని హామీలు లోకేష్ హామీలు ఇచ్చిన తర్వాత ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయా అంటూ ప్రశ్నించారు. ఆర్కే జేసీబీల వల్ల ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ టీడీపీ వస్తూనే ఇళ్లు కట్టించి ఇవ్వడంతో పాటు నియోజకవర్గంలోని పేదలందరికీ 20 వేల ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అసైన్డ్, ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లకు త్వరితగతిన పట్టాలు ఇస్తామన్నారు. నారా లోకేష్ మంగళగిరిలో 20 వేల ఇళ్లు ఇస్తామన్న హామీ భయంతోనే ఇళ్లు క్రమబద్దీకరణ పేరుతో మరో సారి పేదలను మోసం చేయాలను చూస్తున్నారని వ్యాఖ్యనించారు. జగన్ ప్రభుత్వానికి కూల్చివేతలే తప్ప..కట్టడాలు రావన్నారు. నియోజకవర్గంలో స్థానిక



ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి పేదల ఇళ్లు తొలగించడం ఎజెండాగా పెట్టుకొని ఇప్పటికే జగన్ ఇంటి పక్కన, ఆత్మకూరు, ఇప్పటం, పెద వడ్లపూడి, వడ్డేరపాలెం, ప్రాతూరు రోడ్డు, నిడమర్రు గ్రామాల్లో నిరు పేదల ఇళ్లను బలవంతంగా ఖాళీ చేయించారని మండిపడ్డారు. గతంలో రాజన్న క్యాంటీన్, 10 రూపాయలకే 5 రకాల కూరగాయలు లాగే ఇళ్ల క్రమబద్దీకరణ కూడా ఆర్కే ఆడుతున్న ఎలక్షన్ స్టంట్ అని విమర్శించారు. నియోజకవర్గంలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న అనేక మంది పేదల ఇళ్లను ఆర్కే తన జేసీబీలతో కూల్చేశారని వాఖ్యనించారు. ఆర్కే 9 సంవత్సరాల రెండు నెలల కళ్ళు మూసుకొని ఎక్కడ ఉన్నారు.

ఇచ్చిన హామీలను ఇన్నేళ్లు ఎందుకు అమలు చేయలేకపోయారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తప్పించుకుని తిరిగి, ఎన్నికల సమయంలోనే పేద ప్రజలు గుర్తు వస్తున్నారా అని ధ్వజమెత్తారు. డిసెంబర్‌లో ఎన్నికలు వస్తాయని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. కానీ ఆర్కే డిసెంబర్ 31తేదీ వరకు ఇళ్ల పట్టాలు కోసం ఆన్ లైన్‌లో నమోదు చేసుకోమని చెబుతున్నారు. డిసెంబర్ లోనే ఎన్నికల కోడ్ వస్తూంటే ఇళ్ల పట్టాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి మాయ చేసే వ్యక్తిగా ఆర్కే చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. రోడ్లు వేయడం, మంచి నీరు కూడా ఇవ్వడం చేతకాని ఆర్కే నియోజకవర్గ ప్రజలకు ఇళ్లు ఏ విధంగా ఇస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారధి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరం ఐటీడీపీ కార్యకర్తలు బుధవారం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# వచ్చే ఎన్నికల్లో టీడీపీకి పూర్వ వైభవం తీసుకోస్తా



వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తామని, టిడిపికి పూర్వ వైభవం తెస్తామని మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న తెలిపారు. కర్నూల్ జిల్లా పెద్దకడబూరు మండలంలో పార్టీ బలోపేతంపై ఆయన మాట్లాడాతూ గ్రామాల్లో వైసిపి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని టిడిపితోనే భవిష్యత్ గ్యారంటీ వుంటుందని గ్రహించి తమ పార్టీలోకి వలస వస్తారన్నారు. అన్ని వర్గల వారికి టిడిపి అండగా ఉంటుందన్నారు. 2024లో వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో తిక్కారెడ్డి గెలుపు ఎవరు అడ్డుకోలేరన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలకు తీవ్ర అన్యాయం

**- టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దీన్**



అనంతపురం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర మైనార్టీసీలు ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దీన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం నగరంలో వివిధ మసీదులలో వైసిపి నాయకులు మేయర్ మసీదులో రాజకీయ ప్రచారం చేసుకుంటున్నారు అంటూ దానిపై తీవ్రంగా ఖండించారు. అలాగే వైసిపి ప్రభుత్వంలో ముస్లింలకు తీవ్రంగా అన్యాయం జరుగుతున్నదని, దులహన్ స్కీం, అలాగే విదేశీ విద్య, కడప హజ్ హౌస్ ఇంత వరకు ప్రారంభంచలేదని పేరుకే ముస్లింలకు పదవులు ఇచ్చారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ముస్లింలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి పిఎం భాష,తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి బెస్త పవన్ కుమార్, మైనార్టీ సెల్ నగర ఉపాధ్యక్షులు ఖజాపీర తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# సంక్షోభంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం





నాలుగేళ్లలో జగన్ రెడ్డి అనేక దళిత విద్రోహ చర్యలకు పాల్పడ్డారు. దానిపై దళితుల్లో తీవ్రమైన వ్యతిరేకత పెరుగుతున్నది. అలాగే వివేకనందరెడ్డి హత్యపై తాడేపల్లి కుట్రపై ప్రజల్లో చర్చ జరుగుతున్నది. ఈ రెండు వ్యతిరేకతల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపై, NSG కమేండోలపై ఎర్రగొండపాలెంలో గూండాల దాడికి తాడేపల్లి ప్యాలెస్ కుట్ర చేసింది. NSG కమేండోలను రెచ్చగొట్టి దళితులపై కాల్పులు జరిపి లబ్దిపొందాలని జగన్ రెడ్డి కుట్ర పన్నారు. తన రాజకీయ లబ్దికోసం దళితులను బలిపెట్టడానికి కూడా జగన్‌రెడ్డి సిద్దమయ్యాడు. అంబేద్కర్ విదేశీ విద్యపై లోకేష్ గారు అనని మాటలను వక్రీకరించి దుష్ప్రచారం చేయాలని కుట్రపన్నారు. లోకేష్ గారు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడంతో తోకముడిచి పరారయ్యారు.

## దళిత ద్రోహి జగన్ రెడ్డి

1. చంద్రన్న ప్రభుత్వం తెచ్చిన 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.
2. రూ.33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లింపు
3. 12 వేల ఎకరాల దళితుల అసైన్డ్ భూములు బలవంతంగా స్వాధీనం.
4. 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయని దళిత ద్రోహి జగన్ రెడ్డి
5. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే ఏపీ నం.1 (NCRB)

**దళితులకు నమ్మక ద్రోహం:**

- 4 లక్షల మంది దళిత సోదరులకు టీడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు.
- దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి.. జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్ ను అవమానపరిచారు.
- నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్ రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టారు.
- వ్యవసాయ భూమి ఉండటం భవిష్యత్తుకు ఒక భరోసా. సొంత భూమి ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. దళితులు ఆత్మగౌరవంతో సగర్వంగా బ్రతికేందుకు తెలుగుదేశం ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) తీసుకొస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు.
- వివిధ ప్రభుత్వ శాఖాల్లో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు.
- దళిత బిడ్డలు సైతం కార్పొరేట్ విద్య అభ్యసించేందుకు చంద్రబాబు నాయుడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశాడు.
- 7748 మంది దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవకార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.
- ఎస్సీ, ఎస్టీ చెల్లిమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదు.
- 15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చారు.
- కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్ ను, ఆయేషా మీరా కేసులో దళిత బిడ్డ సత్యంబాబును ఏళ్ల తరబడి జైలుపాలు చేశారు.
- జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మృతుల్లో 12 మంది దళితులే
- ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం. సలహాదారులుగా దళితులకు తగిన అర్హతలు లేదంటూ అసెంబ్లీ సాక్షిగా అవమానించారు.

**దళితులపై పెరిగిన దాడులు:**

- డా. అచ్చెన్న (మార్చి 12, 2023)- కడప పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ -కులం పేరుతో వేధించి హత మార్చారు.
- డాక్టర్ సుధాకర్ (మే 17, 2020) కరోనా మాస్కులు అడిగినందుకు మానసిక రోగిని చేసి చనిపోయేలా చేశారు.
- సుబ్రమణ్యం (మే 20, 2022) - వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేశారు.
- నెల్లూరు నారాయణ (జూన్ 19, 2022) -దొంగతనం నిందవేసి స్టేషన్ లో చిత్రహింసలకు గురిచేసి హత్మహత్య చేసుకునేలా చేశారు
- కావలి కరుణాకర్ (సెప్టెంబర్, 2022) వైసీపీ నేతలు కేతిరెడ్డి జగదీష్ రెడ్డి, సురేశ్ రెడ్డి ల వేధింపులతో ఆత్మహత్య
- దోమతోటి విక్రమ్(జూన్, 2020) - హైదరాబాద్ లో పనిచేసుకుంటున్న కిరణ్ పిలిపించి దారుణంగా హత్య చేశారు.
- చీరాల కిరణ్(ఆగష్టు, 2020)మాస్క్ పెట్టుకోలేదని పోలీసులు కొట్టి చంపారు.

- ఓం ప్రతాప్ (ఆగష్టు 26, 2020)మద్యం ధరలు ప్రశ్నించినందుకు హత్య చేసి ఆత్మహత్యగా సృష్టించారు.
- వర ప్రసాద్ (జూలై 21, 2020) అక్రమ ఇసుక దందాను ప్రశ్నించినందుకు శిరోముండనం.

**దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు:**

- దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందని ఏన్.సీ.ఆర్.బీ రిపోర్టు స్పష్టం చేసింది.
- అనూష (డిసెంబర్, 2019)నెల్లూరు ఉదయగిరికి చెందిన దళిత ?యువతి అనూష అత్యాచారం, హత్య.
- నాగమ్మ (09.12.2020)సి.ఎం సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళ నాగమ్మ అత్యాచారం, హత్య
- డాక్టర్ అనితా రాణి (జూన్, 2020) – మహిళ డాక్టర్ ను వైకాపా నేతలు నిర్బంధించి, వేధించి, అసభ్యపదజాలంతో దూషించారు.
- రాజమండ్రిలో 10 వ తరగతి చదువుతున్న 16 ఏళ్ల దళిత బాలికపై గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డ వైకాపా గూండాలు.
- గుంటూరు రమ్య (ఆగష్టు 15, 2021) గుంటూరు జిల్లా, పెదకాకానికి చెందిన బీ.టెక్ చదువుతున్న దళిత విద్యార్థిని దారుణ హత్య.
- ధర్మవరం స్నేహలత (డిసెంబర్ 24, 2020) అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన జాతీయ స్థాయి జూనియర్ క్రీడాకారిణి అయిన దళిత యువతిపై అత్యాచారం, హత్య చేసిన వైకాపా గూండాలు.
- సి.ఎం నివాసానికి కూతవేటు దూరంలో దళిత యువతిపై గ్యాంగ్ ముఠానాయకుడు వెంకటరెడ్డిని ఇప్పటికీ అరెస్టు చేయలేదు.
- అనంతపురంలో దళిత యువతిపై హత్యాచారం చేసి చంపేసిన వైకాపా గూండాలు.

**దళిత బాంధవుడు చంద్రన్న - మేలైన సంక్షేమ పథకాలు అమలు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం:**

- అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమీషన్ ను 2001 లో చంద్రబాబు నియమించారు. ఆ కమిటీ చేసిన 42 సిఫారసులు అమలు కోసం 18 జీఓలును విడుదల చేసిన దళితబాంధవుడు చంద్రన్న
- జి.ఓ సం. 105 – తీసుకొచ్చి అంటరానితనం, దళితులపై అత్యాచారాల నిరోధం.
- జి.ఓ నం.107- అత్యాచారాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో జిల్లా మానిటరింగ్ కమీటీ ఏర్పాటు
- జి.ఓ నం. 108- అత్యాచారం జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీ లు సదర్శించి సమీక్షించాలి.
- జి.ఓ నం.109 – నేరస్తులను శిక్షించేందుకు 10 సం. అనుభవం ఉన్న న్యాయమూర్తులతో ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు
- జి.ఓ నం. 117 – అత్యాచార బాధితులకు నష్టపరిహారం
- ఎస్సీ రిజర్వేషన్లను 14 శాతం నుంచి 15 శాతంకు, ఎస్టీ రిజర్వేషన్లను 4 శాతం నుంచి 6 శాతంకు పెంచింది టిడిపి ప్రభుత్వం

- అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ఇచ్చించి NTR కన్వీనర్‌గా ఉన్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం
- బాలయోగి గారిని లోక్ సభ స్పీకర్ గా, ప్రతిభాభారతి గారిని శాసనసభ స్పీకర్ గా చేసింది చంద్రన్న
- కె.ఆర్ నారాయణ్ గారిని రాష్ట్రపతిగా ప్రతిపాదించింది చంద్రన్న
- మహేంద్రనాథ్ ను తొలి దళిత ఆర్థిక మంత్రిగని చేసింది ఎన్టీఆర్
- కాకి మాధవరావు గారిని తొలి దళిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా నియమించింది చంద్రన్న
- ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించింది చంద్రన్న
- భూమి కొనుగోలు పథకం విస్తృతంగా అమలు చేసింది చంద్రన్న.
- గృహ నిర్మాణంలో దళితులకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టింది చంద్రన్న
- అంబేద్కర్ విదేశీ విద్య పెట్టింది చంద్రన్న
- దళితులకు ఇన్నోవా కార్లు ఇచ్చి స్వంత కాళ్లపై నిలబెట్టింది చంద్రన్న
- 7 డిఎస్సీలు నిర్వహించి వేలాది మంది దళితుల్ని ఉపాధ్యాయులుగా చేసింది చంద్రన్న
- అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంతో పాటు లైబ్రరీ, కన్వెన్షన్ హాలు, స్మృతివనం ఏర్పాటు
- బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు పెట్టింది రెసిడెన్షియల్ స్కూళ్లు విస్తృతంగా చేసింది చంద్రన్న
- 1997 లోనే మెదక్ జిల్లా పెద్దిరెడ్డిపేట నుంచి అంటరానితనంకు వ్యతిరేకంగా చారిత్రాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది చంద్రన్న.

## దళితులపై దాడులు పెరిగాయి

**- పిడపర్రులో యువకుడుపై దాడి చేసిన వైసీపీ నేతను అరెస్ట్ చేయాలి**

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ -**



రాష్ట్రంలో వైసిపి పాలనలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని, పిడపర్రు గ్రామంలో దళిత యువకుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు మోహన్ పై, వైసిపి నేత అరుణ్ రెడ్డి కులం పేరు దూషించి కొట్టడాన్ని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పాతర్లరమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గుంటూరు జిల్లా కొల్లిపర మండలం పిడపర్రు గ్రామం లో వైసిపి నేతలు ఇసుక మట్టిని త్రవ్వి లారీలతో తరలిస్తుండగా, వైసిపి ఆగడాలను అడ్డుకున్న దళిత నేత తెలుగుదేశం పార్టీ నాయకుడు మోహన్‌లో వైసీపీ నాయకులు కులం పేరుతో దూషించి కొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని, పిడపర్రులో దళిత యువకుడు మోహన్‌పై జరిగిన దాడిపై పోలీసులు ఇంతవరకు స్పందించలేదని వెంటనే దళిత యువకుడు పై దాడి చేసిన అరుణ రెడ్డి పై 307 కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని ఆయన డిజిపి కి రాసిన లేఖలో పేర్కొన్నారు. పిడపర్రులో జరిగిన దాడి పై ప్రభుత్వం స్పందించి దళిత యువకుడు మోహన్ పై దాడి చేసిన అరుణ్ రెడ్డిని అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## చంద్రబాబు మేధావులకు టిక్కెట్లు ఇస్తే తప్పా?

**- డాక్టర్లు, జర్నలిస్టులు ప్రజాసేవకు పనికిరారా?**

**- డాక్టర్ ఎన్.బి సుధాకర్‌రెడ్డి సూటి ప్రశ్న -**



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దళిత మేధావులకు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తే వక్రీకరించడం భావ్యం కాదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి సుధాకర్‌రెడ్డిహితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలకుపాల్పడే వారికి టిక్కెట్లు ఇస్తే, చంద్రబాబు విద్యావంతులు, సమాజ సేవకులకు అవకాశాలు కల్పిస్తున్నారని ఇందులో తప్పేముంది? అని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో సూటీగా ప్రశ్నించారు. జి డి నెల్లూరు ఇన్‌చార్జి డాక్టర్ థామస్‌కు మంచి వైద్యునిగా పేరు ఉందని, అలాగే సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. పూతలపట్టు ఇన్‌చార్జ్‌గా పార్టీ నియమించిన కళికిరి మురళీ మోహన్ వృత్తిరీత్యా జర్నలిస్ట్ ఆయన సేవలను మెచ్చిన ప్రభుత్వం డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. మురళీమోహన్ నిరంతరం సామాజిక చైతన్యం కోసం పనిచేస్తున్నారని సుధాకర్ తెలిపారు. ఇద్దరు దళిత మేధావులను గుర్తించి చంద్రబాబు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. డాక్టరు, జర్నలిస్టులకు ఇన్‌చార్జి పదవులు ఇస్తే తప్పేలా అవుతుందో విమర్శకులు చెప్పాలని నిలదీశారు. చంద్రబాబు నిర్ణయంపై కొంత మంది వక్ర భాష్యాలు చెబుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అడ్డగోలుగా అధినేత నిర్ణయాన్ని వ్యతిరేకిండచం భావ్యం కాదన్నారు. థామస్‌కు టిక్కెట్టు వస్తే ఓడి పోతామని భయపడిన డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని, స్వామి ఎన్ని గిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో అయనకు ఓటమి తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ తరపున నారాయణ స్వామికి టిక్కెట్ ఇస్తే సొంత పార్టీ నేతలే ఓడిస్తామని బహిరంగంగా చెప్పడం నిజం కాదా? అని సుధాకర్ ప్రశ్నించారు. పూతలపట్టు వైసీపీ నేతలు కూడా ఓటమి భయంతో మురళికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని, గత మూడు ఎన్నికల్లో ఓడి పోయిన ఈ రెండు నియోజక వర్గాలలో ఈ సారి తప్పకుండా టిడిపి అభ్యర్ధులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వీటితో పాటు ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని స్థానాలలో టిడిపి అభ్యర్థులు గెలిచి రికార్డు బద్దలుకొడతామన్నారు. 1983, 1994 ఎన్నికల్లో జిల్లాలో ఉన్న 15 స్థానాలలో 14 చోట్ల టిడిపి అభ్యర్థులు గెలిచారని, ఈసారి 14స్థానాలకు 14 గెలుస్తామని సుధాకర్ ఘంటాపథంగా తెలిపారు.

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# కాలానికి, రంగాలకు ఎన్టీఆర్ స్ఫూర్తి అతీతం

మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు





**అ స్ఫూర్తిని ముందు తరాలకు అందజేయడమే వారికి నిజమైన నివాళి**

**ఎన్టీఆర్ నటుడిగా కష్టపడి, ఇష్టపడి పని చేశారు**

**ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు పేరు, రూపం మార్పుతో నేటికీ సుపరిపాలనలో భాగస్వామ్యం అవుతున్నాయి.**

**మహిళా సాధికారత కోసం ఎన్టీఆర్ చేసిన కృషి ఆదర్శనీయమైనది**

నెల్లూరు జిల్లా వెంకటాచలంలో స్వర్ణ భారత్ ట్రస్టులో ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో ఎన్టీఆర్ స్ఫూర్తి కాలానికి, సినిమాలకు, రాజకీయాలకు అతీతమైందని, వారిని ప్రజలు తెలుగుజాతికి వెలుగుదివిటీలు పట్టిన ధీరుడుగానే కలకాలం గుర్తుంచుకుంటారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. స్వర్ణ భారత్ ట్రస్టు ప్రాంగణంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని యుగపురుషునికి శతవసంత నీరాజనం పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. ఎన్టీఆర్‌ని నటుడిగాను, రాజకీయ నాయకుడిగా భావించి తెలుగు ప్రజలు ఆయన్ని తమ హృదయాల్లో నింపుకున్నారని వెంకయ్య నాయుడు తెలిపారు. తెలుగువారి గుండెచప్పుడుగా చక్కని స్ఫురద్రూపంతో పాటు ఎన్నో పురాణ, చారిత్ర పాత్రలకు ఎన్టీఆర్ వన్నె తీసుకొచ్చారన్నారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ నటించిన 22 పురాణ పాత్రల గురించి ప్రస్తావించిన వెంకయ్య నాయుడు, పురాణ పాత్రల రూపంలో ముందు తరాలకు మన సంస్కృతిని అర్థమయ్యే విధంగా తెలియజేసిన గొప్ప నటుడిగా కీర్తించారు. తెలుగు భాష మా ఇద్దరిని దగ్గర చేసిందని మాతృభాషను కాపాడుకోవడం ద్వారా ఎన్టీఆర్ అభిమానుల కుటుంబాలు, ప్రతి తెలుగువాడు ఆయనకు నిజమైన నివాళి అర్పించడమే అన్నారు. సమగ్రమైన విధానాలను ప్రతిపాదించడం మొదలుకొని సంక్షేమ పథకాలు గడపగడపకు చేరేవరకు అలుపెరుగకుండా ఎన్టీఆర్ శ్రమించారని పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పేదలకు పక్కా ఇళ్లు, సగం ధరకే జనతా వస్త్రాలు, ఉపాధి హామీ, పింఛన్లు, చిన్న కారు రైతులకు తక్కువ ధరకే విద్యుత్తు, మండల వ్యవస్థ నిర్మాణం, ప్రతి మండల కేంద్రంలో విద్యా, వైద్య సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం, ఎంసెట్ నిర్వహణ, క్యాపిటేషన్ ఫీజు రద్దు, మద్యపాన నిషేధం వంటి ఎన్టీఆర్ పథకాలు నేటి ప్రభుత్వాలకి కూడా ఆచరణీయంగా నిలవడం గర్వకారణమన్నారు. గురించి ఆయన ప్రస్తావించారు. ముఖ్యంగా మహిళ సాధికారత కోసం ఎన్టీఆర్ చేసిన కృషి దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ శతజయంతి అంటే వారి పటానికి దండ వేయడం కాదని, వారి స్ఫూర్తిని అందిపుచ్చుకోవడమేననే వాస్తవాని అందరూ గ్రహించాలన్నారు. నటుడిగా ఇష్టపడి కష్టపడి పని చేసి ప్రజలకు దగ్గరయ్యారని, నాయకుడిగా ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తూ అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఎన్టీఆర్ స్ఫూర్తిని ముందు తరాలకు అందించగలమన్నరు. ఎన్టీఆర్ స్ఫూర్తితో యువతరం నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు ఏ కోదండరామిరెడ్డి, స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ కామినేని శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్ట్ దీపా వెంకట్‌తో సహా పలువురు ట్రస్టీలు, ఎన్టీఆర్ అభిమానులు, గ్రామాల ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే భవిష్యత్తు గ్యారెంటీ

- విజయవాడలో ఇంటింటి ప్రచారం చేపట్టిన బొండా ఉమా -



టీడీపీతో భవిష్యత్తు గ్యారెంటీ అనే విషయం ప్రజలకు అర్థమైందని, కాబట్టే టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం విజయవాడలోని పరిధిలోని సింగ్ నగర్ 58వ డివిజన్ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... టీడీపీ మహానాడు వేదికగా అధినేత చంద్రబాబునాయుడు విడుదల చేసిన మొదటి విడత మ్యానిఫెస్టో నూతన ఒరవడిని సృష్టించబోతుందన్నారు. "పూర్ టు రిచ్"లో భాగంగా ఆరు సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకుంటామన్నారు. రాష్ట్రంలో సంపద ఎలా సృష్టించాలో అది ఎలా సద్వినియోగం చేయాలో టీడీపీకి తెలుసునని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'విజన్2020'తో సంపద సృష్టికి బీజం వేసింది చంద్రబాబేనన్నారు. సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు. నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని, రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 4 సంవత్సరాల కాలంలోనే బట్టబయలైందన్నారు. ఇంకా ప్రజలు అమాయకులనే భ్రమలో తాను ఏమి చెప్పినా నమ్ముతారనుకుంటున్నారు. పేదలు-పెత్తందారులంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.



# ప్రభుత్వానికి కోడెల శివరాం సెల్ఫీ ఛాలెంజ్..

తన తండ్రి నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యునిగా కొనసాగిన సమయంలో నియోజకవర్గంలోని ముప్పాళ్ల మండలం నార్నెపాడు గ్రామంలో కోడెల సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను యువనేత కోడెల శివరాం మంగళవారం సందర్శించారు. గ్రామంలో చేపట్టిన ఇంటింటికి కోడెల కార్యక్రమంలో గ్రామస్తులందరికీ పరిశుద్ధ మంచినీరు అందజేస్తున్న ప్లాంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తన తండ్రి ఏర్పాటు చేసిన ప్లాంట్ నేడు ఎంతో మందికి దాహార్తి తీర్చటం నిజంగా సంతోషాన్ని ఇస్తుందన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం నేటి ఇటువంటి పథకాన్ని ప్రజలకు ఒక్కటైనా అందుబాటులోకి తీసుకొచ్చిందా? ఉంటే చూపించాలని అని శివరాం సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన టీడీపీ నేతలు, కార్యకర్తలు





మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ఎస్ రాజు, వర్ల రామయ్య ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి పోలవరం నియోజకవర్గం నుండి పలువురు టీడీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు కోయ్యలగూడెంలో బాబు జగ్జీవన్‌రామ్, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, ఏలూరు జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, టౌన్ పార్టీ అధ్యక్షులు జ్యేష్ఠ రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర రాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు చాపల చినబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పాటి వెంకట్రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మానెల్లి బాలు, నాయుడు లీలాకాంత్, బొబ్బర ఎలీషా, ఆనంద్, తంకట రాకేష్ చందన్ మరియు ఎస్సీ సెల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మంగళగిరి తరలివెళ్లిన నరసరావుపేట టీడీపీ శ్రేణులు**

ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న వాహన శ్రేణికి చదలవాడ జెండా ఊపి ప్రారంభించారు.

తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో కేంద్ర కార్యాలయంలో మంగళవారం చేపట్టిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ అధినాయకత్వం పిలుపునిచ్చింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడానికి నరసరావుపేట నియోజకవర్గ మాదిగ సోదరులు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం చేరుకొని బయలుదేరి వెళ్లారు.

మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు జెండా ఊపి కార్యకర్తలను సాగనంపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీల ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

**- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎస్సీల ఆత్మీయ సమ్మేళనానికి చిలకలూరిపేట నుంచి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం శ్రేణులు భారీ ఎత్తున వెళ్లారు. ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న చంద్రన్నకు కృతజ్ఞతగా పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లారు. పుల్లారావు ఏర్పాటు చేసిన 12 ప్రత్యేక వాహనాల్లో ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎస్సీల అభ్యున్నతి కోసం 28 ప్రత్యేక పథకాలు అమలు చేశామని... ఎస్సీల సంక్షేమానికి జగన్ ఏమి చేశాడో చెప్పుకోవడానికి ఒక్క పథకమైనా ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తెలుగుదేశంపార్టీ అమలు చేసిన పథకాలను కూడా జగన్ ఎత్తేశారని దుయ్యబట్టారు.

టీడీపీ హయాంలో 6 వేల కిలోమీటర్ల మేర ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు వేయించడంతో పాటు సబ్ ప్లాన్ నిధులను పక్కాగా ఖర్చు పెట్టడం జరిగిందన్నారు.

## మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం సాధికార కమిటీ సమావేశం



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర నగరాల సాధికార కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కాకు మల్లికార్జున యాదవ్, కోఆర్డినేటర్ రమాదేవి పాల్గొని సాధికార కమిటీ రాష్ట్ర జిల్లా డివిజన్ నియోజకవర్గంలో చర్చించి ప్రతి వారం కొన్ని ప్రాంతాలకు వెళ్లి సాధికార కమిటీ మన సంఘసభ్యులను కలుసుకొని పార్టీ ఆదేశించినటువంటి విషయాలని చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కొల్లి సాంబశివరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సాంబశివరావు, పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు ఆర్ మాధవ పిల్లా, రామకృష్ణ, బంక సురేష్, శశిధర్, జి శ్రీనివాసరావు, టీ నాగోతి, వెంకటేష్, జై మణికంఠ, రావణ సునీల్, కే సాయి, పి సింహాచలం, పి తవటేశ్వరరావు, జి వెంకటరమణ, నందం భవాని ప్రసాద్, రామ్ పిల్ల వెంకట రాజేంద్ర కుమార్, శ్రీరామ్ మల్లేశ్వరరావు, బొల్లి సాంబశివరావు, పోతిన ధర్మారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మాలేపాటి ఆధ్వర్యంలో నారా లోకేష్‌కు ఘన స్వాగతం

**- నారా లోకేష్ యువగళానికి ఘన స్వాగతం పలికేందుకు భారీ సంఖ్యలో బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు**

నారా లోకేష్ యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో 45 కార్లలో తెలుగు తమ్ముళ్లు మర్రిపాడుకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ సుబ్బానాయుడు జండా ఊపి బయలుదేరారు. నారా లోకేష్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారని అదేవిధంగా కావలి నియోజకవర్గ పాదయాత్రలో యువకులు కిక్కిరిసిపోయేలా పాదయాత్ర సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు..



చైతన్యరథం

# ఇది డంపింగ్ యార్డ్ కాదు.. డ్రగ్స్ యార్డ్

## మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శ





కాకినాడ నగరంలో జన నివాసాల మధ్య వున్న డంపింగ్ యార్డ్ను కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి డ్రగ్స్ యార్డ్ గా మార్చి అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నాడని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆరోపించారు. మంగళవారం డంపింగ్ యార్డ్ వద్ద కొండబాబు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం కాకినాడ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వారి కార్యాలయం నందు జిల్లా ఎస్పీని కలిసి కాకినాడ నగరంలో జరుగుతున్న డ్రగ్స్ మాఫియాని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జననివాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ ను నగర చివారుకు తరలించడానికి ప్రతిపాదనలు చేయడం జరిగిందని. అలాగే స్మార్ట్ సిటీ నిధులతో సర్పవరం నుండి డైరీ ఫార్మ్ సెంటర్, ఓల్డ్ పోర్ట్ రైల్వే స్టేషన్ కు కనెక్టివిటీ రోడ్డు నిర్మించగా నేడు కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి తన మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం కొరకు ఆ రోడ్ ను పూర్తిగా బంద్ చేసి డంపింగ్ యార్డ్ ముసుగులో డ్రగ్స్ యార్డ్ గా కొనసాగిస్తున్నాడని. దేశంలో ఎక్కడ హెరాయిన్, కొకైన్, గంజాయి పట్టుబడినా దాని మూలాలు కాకినాడ కు చెందిన వ్యక్తులే బయటపడుతున్నారని. ఈ మధ్యకాలంలో గోవా, తెలంగాణలో హెరాయిన్ సరఫరాతో పట్టుబడిన శ్రీరంగం సూర్య ప్రకాష్ ద్వారంపూడి మాదక ద్రవ్యాల ముఠాకి చెందిన వాడేనని. గుజరాత్ లో హెరాయన్ స్మగ్లింగ్లో పట్టుబడిన మాచవరం సుధాకర్ ద్వారంపూడి ముఠాకు చెందిన వాడేనని. ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన ప్రశాంత వాతావరణం కలిగిన కాకినాడ నగరం నేడు మాదకద్రవ్యాల సరఫరా నగరంగా ద్వారంపూడి మార్చేచేశాడని. కాకినాడ నగరంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా హెరాయిన్, గంజాయి అక్రమ దందా నడుస్తుందని. అక్రమ సంపాదన కొరకు ద్వారంపూడి దిగజారుడు వ్యాపారాలు చేస్తూ యువతను పెడ ద్రోవ పట్టిస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, తుమ్మల సునీత, ఎరిపిల్లి రాము, బంగారు సత్యనారాయణ, ఎస్కే రహీమ్, జొన్నాడ వెంకటరమణ, చింతలపూడి రవి, తుమ్మల కొండలరావు, గంపల లక్ష్మణరావు, నిద్రబంగి సత్తిబాబు, యాదవ శ్రీను, వానపల్లి పోలీస్, అర్జిల్ల దాసు, తిక్కాడ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కలెక్టర్ మాటకే దిక్కులేదా..?

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి సప్తగిరి ప్రసాద్

మామిడి పంటకి, టన్నుకి రూ.19 వేలు జిల్లా కలెక్టర్ ప్రకటించినా.. గుజ్జు పరిశ్రమలన్నీ కూడా సిండికేట్ గా తయారయ్యి టన్నుకి కనీసం రూ.10,000 కూడా ఇవ్వక పోవడంతో మామిడి రైతులు దిగాలు పడుతున్నారని రాష్ట్ర అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ డాక్టర్ పి సప్తగిరి ప్రసాద్ అన్నారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో మామిడి పంట దాదాపు 1.36 లక్షల ఎకరాల్లో మామిడి పంట విస్తరించి ఉంది. దాదాపు ఒక లక్షకు పైగా రైతులు మామిడి పంటపైన ఆధారపడి బతుకుతున్నారు. గుజ్జు పరిశ్రమలు సిండికేట్ గా ఏర్పడి రైతును ధగా చేస్తున్నాయి. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ కూడా దిక్కు లేకపోవడం చాలా విచారకరం. చిత్తూరు జిల్లాలో 13 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నా కూడా.. ఒక ఎమ్మెల్యే కూడా మామిడి రైతుల కష్టాల గురించి పట్టించుకోకపోవడం చాలా విచారకరమన్నారు.



ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, ఉద్యానవన శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతి రైతుకి టన్నుకి కనీసం 19000/- గిట్టుబాటు ధర కల్పించాలని తెలుగు దేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ కలిసి ఫిర్యాదు చేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండకిందపల్లి నాగరాజు నాయుడు, బయటపల్లి నాగరాజు, టిడిపి నాయకులు ముత్తు, తవణంపల్లి బీసీ సెల్ అధ్యక్షులు వినాయక, ఎస్సీ సెల్ నాయకుడు నాగరాజు పాల్గొన్నారు.

# పేదల రక్తం పీల్చే జలగలాంటి వాడు జగన్

టిడెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణ్యకరావు



ఏపీలో చెరువులు, నదులు, మైనింగ్, ఇసుక లాంటి సహజ వనరులను దోచుకుని సొమ్ము చేసుకుంటున్న గాడిదలను కాసే పెద్ద నేరగాడు జగన్ రెడ్డే అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలను నాలుగు రెట్లు పెంచి, కల్తీ మద్యం అమ్మి పేదల నుంచి కోట్లు దండుకుంటున్న జగనే.. పేదల రక్తం పీల్చే విషపు జలగలాంటివాడని ఆయన ఎద్దేవా చేశారు.

## వైసీపీ ప్రభుత్వ తీరుతో రాష్ట్రానికి అవమానకర పరిస్థితులు

- టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర ట్వీట్




వైసీపీ ప్రభుత్వ తీరుతో రాష్ట్రానికి అవమానకర పరిస్థితులేర్పాడ్డాయని అంటూ టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర ట్వీట్ చేశారు. గత రెండు రోజుల్లో నేను చూసిన ఓ మూడు వార్తలతో ఈ ప్రభుత్వం ఇక ఈ నాలుగు రోజులు కూడా కష్టమే అనిపిస్తోందని ధూళిపాళ్ల వ్యాఖ్యానించారు. కార్మిక శాఖా మంత్రి నియోజకవర్గంలో అధ్వానమైన రోడ్లతో ఆర్టీసీ బస్సుల రద్దు అయ్యాయని. పెన్షన్ సొమ్ముతో అయినా రోడ్డు వేయించమని పామర్రు ప్రజలు కోరారన్నారు. జీతాలు లేవని మంత్రి పేషీకి సిబ్బంది తాళాలు వంటి మూడు ఘటనలు ప్రస్తావిస్తూ ఆయన ట్వీట్ చేశారు. ఈ ఘటనలు చాలవా...ఈ ప్రభుత్వ ఘనత ఏపాటిదో చెప్పడానికి అని ప్రశ్నించారు. ఈ దుస్థితి వైసీపీ ప్రభుత్వానికే కాదు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే అవమానం అంటూ నరేంద్ర ట్వీట్ చేశారు.

## లోకేష్‌కు స్వాగతం పలికేందుకు ర్యాలీగా వెళ్లిన పోలంరెడ్డి



బుచ్చిరెడ్డి పాలెం టిడిపి కార్యాలయం నుండి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని 10 నియోజక వర్గాల్లో తెలుగుదేశం విజయం తధ్యం అని పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. రాయలసీమ కంటే ఎక్కువ ఆదరణ నెల్లూరు జిల్లా ప్రజలు లోకేష్‌కి అందించడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్ళారు.



జగన్ సేవలో
పోలీసులు
ఇదే అదనుగా
రెచ్చిపోతున్న
నేరగాళ్లు
శ్రీకాకుళం యువతిపై
నెల్లూరులో గ్యాంగ్ రేప్
పట్టపగలే కిడ్నాప్ చేసి
9 మంది అఘాయిత్యం
మహిళా రక్షణకు
'దిశ' ఏది
జగన్ రెడ్డి?
నెల్లూరులో పట్టపగలే
గ్యాంగ్ రేప్
కిడ్నాప్ చేసి 9 మంది అఘాయిత్యం
యువతిని ఆటోలో తీసుకెళ్లిన నలుగురు
వారితోపాటు మరో ఐదుగురూ అత్యాచారం
పోలీసుల రాకతో నిందితులు పరార్
ఆటో నంబరు, సీసీ ఫుటేజీతో గాలింపు

చైతన్యరథం

# విద్యార్థుల జీవితాలు రోడ్డు పాలు చేసిన జగన్

- 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన వ్యక్తి ఫొటోను పాఠ్యపుస్తకాలపై ముద్రించడమా
- విద్యార్థులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు?
- విద్యారంగంలో చంద్రబాబు సంస్కరణల్ని ప్రపంచం కొనియాడితే...
- జగన్ హయాంలో ఏపీ విద్యార్థులను చూసి ఇతర రాష్ట్రాలు హేళన చేస్తున్నాయి
- దిగజారిన విద్యాప్రమాణాలు, పెరిగిన డ్రాపవుట్స్‌పై సీఎం, విద్యాశాఖమంత్రి ఏం సమాధానంచెబుతారు?
- టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ చంద్ర శేషు



అమ్మఒడి, విద్యాకానుక పేరుతో ముఖ్యమంత్రి చేస్తున్న ఆర్భాటపుప్రచారం, ఆయనమాటల్లో ఉన్నంతగొప్పగా, వాస్తవంలోలేదని, విద్యతోనే ప్రగతి, విద్యతోనే సంస్కృతి, సంప్రదాయాలు, విజ్ఞానం వివేకం, మనిషిమనుగడ ఫరిడవిల్లుతాయ న్న అంబేద్కర్ మహోన్నీయుడి ఆలోచనలకు భిన్నంగా జగన్, అతనిప్రభుత్వం వ్యవహరిస్తోందని టీడీపీ అధికారప్రతినిధి దాసరి శ్యామచంద్రశేషు తెలిపారు.
మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ.. " బడుగు బలహీనవర్గాలు, దళితులు, ఇతరపేదలు విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో, ఉన్నతస్థానాలు అధిరోహించాలన్న గొప్పఆలోచనతో టీడీపీప్రభుత్వం ఎనలేని కృషిచేసింది. స్వర్గీయఎన్టీఆర్, చంద్రబాబు విద్యారంగంలో చేపట్టిన సంస్కరణల్ని ప్రపంచమే కొనియాడింది. కానీ జగన్మోహన్ రెడ్డి ఏలుబడిలో రాష్ట్ర విద్యారంగం, విద్యార్థుల ప్రమాణాలు అథఃపాతాళానికి పడిపోయాయి.

**జగన్ ప్రభుత్వంలో విద్యారంగం దిగజారింది.. ఇది నిజం కాదా..**

కేంద్రప్రభుత్వ రంగసంస్థ ఎన్.ఐ.ఆర్.ఎఫ్ (నేషనల్ ఇన్ స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్) కి సంబంధించి రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు 2023లో చిట్టచివరి స్థానంలో నిలిచాయని పేర్కొంది. 2019లో రాష్ట్రంలో ఆంధ్రాయూనివర్శి టీ 29వ ర్యాంక్ లో ఉంటే, నేడు 76వ ర్యాంక్ కి దిగజారింది. జగన్ ప్రభుత్వంలో విద్యలో డ్రాపవుట్స్ అధికమయ్యాయని కూడా కేంద్రప్రభుత్వం స్పష్టంచేసింది. విద్యార్థుల డ్రాపవుట్స్ లో జాతీయసగటు 12.6శాతముంటే, ఏపీసగటు 16.7 శాతంగా నిలిచింది. జగన్ ప్రభుత్వంలో 3.90లక్షల విద్యార్థులు పూర్తిగా విద్యకు దూరమయ్యారు. నాణ్యమైనవిద్యను అందించే రాష్ట్రాలజాబితాలో టీడీపీప్రభు త్వంలో రాష్ట్రం దేశంలోమూడోస్థానంలో నిలిస్తే, జగన్ ప్రభుత్వంలో 19వ స్థానా నికి దిగజారింది. ఆంగ్లంతో పోలిస్తే ఏపీవిద్యార్థులు తెలుగుచదవడంలో బాగా వెనుకబడ్డారని ప్రముఖ అధ్యయనసంస్థ ఆసర్ వారిక్ష నివేదికచెబుతోంది. పోస్ట్ గ్రాడ్యు యేషన్ కోర్సులప్రవేశాల్లో, ఇతరరాష్ట్రాలతోపోలిస్తే ఏపీ తిరోగమనంలో ఉంది. టీడీపీప్రభుత్వంలో పదోతరగతి ఉత్తీర్ణతశాతం 92.90 శాతముంటే, జగన్ వచ్చాక 69.76శాతానికి పడిపోయింది. ఇంటర్ ఉత్తీర్ణతశాతంకూడా దారుణంగా పడిపోయింది. రాష్ట్రంలో దాదాపు 50వేలకు పైగా ఉపాధ్యాయస్థానాలు భర్తీచేయా ల్సిఉంటే, జగన్ ప్రభుత్వం ఆదిశగా ఆలోచనచేయడంలేదు. ఉద్యోగాలుభర్తీచేస్తా మనిచెప్పి కేంద్రంనుంచి రూ.2వేలకోట్ల రుణంతీసుకోవడానికి మాత్రం జగన్ సర్కార్ సిద్ధమైంది. యువతభవిష్యత్ ను తీర్చిదిద్దాల్సిన విశ్వవిద్యాలయాల్ని జగన్ తనపార్టీ కార్యాలయాలుగా, తనపార్టీ వారికి ఉపాధికల్పన కేంద్రాలుగా మార్చాడు. వైసీపీప్రభుత్వం ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులభర్తీ ఊసేఎత్తడం లేదు. ఉన్నతవిద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆంధ్రాయూనివర్శిటీ ఉప కులపతి ప్రసాదరెడ్డి కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నతవిద్యను భ్రష్టుపట్టిస్తే, ముఖ్య మంత్రి, మంత్రులు విద్యారంగాన్ని నాశనంచేశారు.

**ఉపాధ్యాయుల్ని మద్యం దుకాణాల వద్ద కాపలాపెట్టడమేనా జగన్ విద్యారంగంలో సాధించిన ప్రగతి..?**

విద్యారంగంలో జగన్ ఏంఅద్భుతాలు చేశాడు? ఉపాధ్యాయుల్ని మద్యందుకాణా ల వద్ద కాపలాపెట్టడమా? అమ్మఒడి పథకంపేరుతో విద్యార్థుల్ని, వారితల్లుల్ని వంచిడమా? ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనం తీసేయడమా? దళిత విద్యార్థులకోసం చంద్రబాబు తీసుకొచ్చిన బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు రద్దుచేయడ మా? నాడు-నేడు పథకంకింద పనులుచేసిన కాంట్రాక్టర్లకుడబ్బులు చెల్లించకుం డా, పనిభారంతో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల్ని వేధించడమా జగన్ 4ఏ ళ్లలో చేసిన అద్భుతం. పాఠశాలలు తెరిచినాఇప్పటికీ చాలావిద్యాలయాల్లో పను లు పూర్తిచేయలేకపోవడమా జగన్ చేసిన అద్భుతం? ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో సరైన సౌకర్యాలు, బోధనాసిబ్బందిని ఏర్పాటు చేయలేకపోవడం జగన్ సాధించిన అద్భుతం. బైజూస్ సంస్థపేరుచెప్పి రూ.800కోట్ల ప్రజలసొమ్ము దుర్వినియోగం చేయడమా జగన్ 4ఏళ్లలో సాధించిన అద్భుతం? విద్య ఇతరరంగాల్లో అద్భుత ప్రతిభకనబరిచిన విద్యార్థుల్ని ప్రోత్సహించేలా చంద్రబాబుగారు చేపట్టిన పథకా ల్ని జగన్ రద్దుచేశాడు. అదేనా ఆయన సాధించిన అద్భుతం? విదేశీవిద్య పథకం కింద చంద్రబాబు దాదాపు 5వేలమందిని విదేశాలకుపంపితే, జగన్ 4ఏళ్ల లో 213మందిని పంపాడు. విదేశీవిద్యపథకానికి సవాలక్షనిబంధనలు పెట్టి, వారి కి ఉన్నతవిద్యను దూరంచేయడమా జగన్ సాధించిన అద్భుతం. జగన్ కుమార్తె లు మాత్రమే లండన్లో ఉన్నతవిద్య చదవాలా? రాష్ట్రంలోని దళిత, బీసీ, మైనారిటీ, కాపువిద్యార్థులు విదేశాల్లో ఉన్నతవిద్యచదవడానికి పనికిరారా? డ్రాపవుట్స్ లో జాతీయసగటు కంటే ఏపీ ముందువరసలో ఉండటమేనా జగన్ విద్యారంగం లో సాధించిన అద్భుతం.

**దొంగతనాలు, దోపిడీలు చేయండి అని విద్యార్థులకు సందేశం ఇస్తున్నారా?**

జగనన్న పుస్తకాలు అంటూ విద్యార్థుల పాఠ్యపుస్తకాల పై జగన్ బొమ్మలు వేస్తారా? 16నెలలు జైల్లోఉండివచ్చిన వ్యక్తి ఫోటోలు పాఠ్యపుస్తకాలపై ముద్రిస్తా రా? ఈప్రభుత్వానికి సిగ్గుందా? జగన్ లా మీరుదొంగతనాలు, దోపిడీలు చేయం డి.. బాబాయ్ నిచంపి తప్పించుకు తిరగండనే సందేశాలు విద్యార్థులకు ఇవ్వడా నికే ఆపని చేశారా? లేక ప్రభుత్వసంపదను, ప్రజల ఆస్తుల్ని దోచు కోండి అని విద్యార్థులకు చెప్పడానికి ఆపనిచేశారా? 5వతరగతి తెలుగుపాఠ్యాంశాల్లో ముఖ్య మంత్రి నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పాడు. కల్తీమద్యం అమ్ముస్తూ, వేలకోట్లు కొట్టేస్తూ, మద్యపాన నిషేధం అమలుచేశామని పాఠ్యాంశాల్లో చెప్పడం విద్యార్థుల్ని వంచించ డంకాదా? వచ్చేప్రభుత్వాలు కూడా మద్యాన్నినిషేధించడానికి వీల్లేకుండా వేల కోట్లఅప్పులుచేసిన మీరు, సిగ్గు, శరం లేకుండా మద్యాన్ని నిషేధించామని చెప్పుకుంటారా? జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల్లో, అవినీతిలో, ఆత్మహత్యల్లో నెంబర్ 1గా నిలిచింది. మహిళలపై అత్యాచారాల్లో, మాదక ద్రవ్యాల రవాణాలో, మానవహక్కుల ఉల్లంఘనలో, గంజాయిఅమ్మకాల్లో నెంబర్1 గా ఉంది. ఇదీ 4ఏళ్లలో జగన్ సాధించిన ప్రగతి...గొప్పఅద్భుతం. ఇంతదిక్కుమాలిన ప్రగతి సాధించిన జగన్మోహన్ రెడ్డిని, అతనిప్రభుత్వాన్ని సమర్థిస్తూ ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ గా ఉన్న హేమచంద్రారెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. జీవో నెం-77 తీసుకొచ్చిన జగన్, పేద, బడుగు, బలహీనవర్గాల యువతకు ఉన్నత విద్యను దూరంచేసింది నిజంకాదా హేమచంద్రారెడ్డి? అమ్మ ఒడిపేరుతో అరకొరగా విద్యార్థుల చదువులకు సాయంచేస్తున్న జగన్ నిర్వాకం విద్యార్థులకు శాపంగా మారింది నిజంకాదా? 2021-22 సంవత్సరంలో జగన్ అమ్మఒడి ఆర్థికసాయం నిలిపి వేయడంతో 2లక్షలమంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది నిజంకాదా? డిగ్రీ, పాలిటెక్నిక్, ఇతర ఉన్నతవిద్య అభ్యసించే విద్యార్థు లకు సంవ త్సరానికి రూ.20వేలు ఇస్తానన్న జగన్ హామీ ఏమైంది? ఉన్నతవిద్య అభ్యసించే విద్యార్థులకు జగన్ 4ఏళ్లలో రూ.4వేల కోట్లు ఎగ్గొట్టింది నిజంకాదా? విద్యారంగానికి సంబంధించి జగన్ తీసుకున్న దిక్కుమాలిన నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్ ను ప్రమాదంలో పడేశాయి. మద్యంకేసులున్న బొత్స విద్యాశాఖ మంత్రిగా ఉంటే, గతంలో మైనింగ్ కేసులున్న ఆదిమూలపుసురేశ్ మంత్రిగా వెలగబెట్టాడు. ఇలాంటి తప్పుడు మనుషులు విద్యార్థుల్ని, విద్యారంగాన్ని ఉద్ధరిస్తారా? తానేం చదివాడో, ఎక్కడచదివాడో చెప్పుకోలేని ముఖ్యమంత్రి పాలనలో విద్యారంగం బాగుప డుతుందా?" అని శ్యామ చంద్రశేషు ఆగ్రహం వ్యక్తంచేశారు.

## మైలవరంలో 332 రోజులు నిర్విఘ్నంగా అన్న క్యాంటీన్

- దూళిపాళ్ల రమేష్ రూ. 25 వేలు విరాళం
- అన్న క్యాంటీన్ నిర్వహణకు దాతల విరాళం అభినందనీయం
- దేవినేని ఉమామహేశ్వర రావు

నిరుపేదలకు ఉచితంగా అన్నదానం చేయాలని లక్ష్యంతో ప్రారంభించిన అన్న క్యాంటీన్‌కు దాతల నుంచి మంచి స్పందన లభిస్తుందని, వారికి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలుపుతున్నామని టీడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత వాణిజ్య విభాగ నాయకులు శ్రీ ధూళిపాల రమేష్ మైలవరంలో నిర్వహి స్తున్న అన్నా క్యాంటీన్ కు 25 వేల రూపా



యలను దేవినేని ఉమా చేతుల మీదుగా అన్న క్యాంటీన్ నిర్వహకులకు అంద జేశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... తెదేపా ప్రభుత్వ హయాంలో నిరుపేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసింది. 332 రోజులుగా నిర్విరామంగా అన్న క్యాంటీన్ మైలవరంలో కొనసాగుతూ ఉంది.సేవా భావం దానగుణంతో అన్న క్యాంటీ నిర్వహణకు ముందుకు వస్తున్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

చైతన్యరథం

# గిరిజనులను గంజాయి సాగుకే పరిమితం చేసిన జగన్‌రెడ్డి

- గిరిజనుల కోసం చంద్రబాబు తీసుకొచ్చిన 16 పథకాల్ని రద్దు చేసిన జగన్ ప్రభుత్వం
- గిరిజన మహిళల్ని వైసీపీ నేతలు అత్యాచారం చేసి చంపేస్తున్నా సీఎంలో చలనం లేదే?
- 4 ఏళ్లలో జగన్ గిరిజనులకు చేసింది శూన్యం
- గిరిజనులకు జగన్‌రెడ్డి ఇచ్చిన డిప్యూటీ సీఎం పదవి సాలూరు నియోజకవర్గానికే పరిమితమైంది
- వైసీపీ ప్రభుత్వంలో అలంకారప్రాయంగా మారిన ఎస్టీ కమిషన్
- ముఖ్యమంత్రి భజనలో మునిగితేలుతున్న కమిషన్ చైర్మన్, సభ్యులు

**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధారు నాయక్, టీడీపీ ఎస్టీసెల్ అధ్యక్షులు సివేరి దొన్నుదొర మండిపాటు**





4 ఏళ్ల జగన్ పాలన గిరిజనుల్ని 4దశాబ్దాలు వెనక్కునెట్టిందని, పథకం ప్రకారం ఒకఅజెండాతో వైసీపీ ప్రభుత్వం గిరిజనులపై కక్షసాధింపులకు పాల్పడు తోందని, పాదయాత్ర సమయం లో గిరిజనులు నాకుటుంబ సభ్యులన్న జగన్, అధికారం లోకి వచ్చాక వారిని ఎన్నిఇబ్బందులుపెట్టాలో అన్నీపెట్టాడని టీడీపీరాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ధారునాయక్ తెలిపారు. మంగళగిరి లోని పార్టీజాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దొన్నుదొరతో కలిసి విలేకరులతో మాట్లాడారు. "జగన్ అతనిప్రభుత్వం గిరిజన సంపద దోచుకుంటూ, వారిపైనే అక్రమకేసులు పెడుతోంది. తాడేపల్లి తుగ్లక్ ముఖ్యమంత్రి గిరిజనులపై జరిగే దాష్టీకాలు, దుర్మార్గాలపై ఒక్కరోజు కూడా నోరెత్తిందిలేదు. పత్తిపాడు నియోజకవర్గంలోని రౌతువల్లి మండలంలోని గిరిజన వర్గానికి చెందిన మహిళా ఎంపీపీ తనకు జరుగుతున్న అన్యాయంపై స్థానిక జే.సీ.కి ఫిర్యాదు చేశారు. వైసీపీ మహిళా ప్రతినిధే తనకు రక్షణలేదని అధికారులకు ఫిర్యాదు చేసిందంటే ఈప్రభుత్వ పనితీరు ఎలాఉందో అర్థం చేసుకోవచ్చు.

**కమిషన్ చైర్మన్, సభ్యులు సహా అందరూ జగన్ భజనకే పరిమితమయ్యారు**

ఇటీవల విడుదలైన పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో గిరిజన విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం బాగా తగ్గింది. దానిపై ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి ఆలోచన చేయలేదు.

సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లిస్తున్న జగన్, 4ఏళ్లుగా గిరిజన విద్యార్థుల పాఠశాలలు, కళాశాలల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించడంగానీ, బోధనా సిబ్బంది ఖాళీలు భర్తీచేయడం గానీ చేయలేదు. గిరిజన గురుకులాల సమస్యలు, వాటి బాగోగులపై పర్యవేక్షించడానికి ప్రభుత్వం నుంచి ఒక అధికారి కూడా లేడు.

చంద్రబాబు గిరిజనయువతను విదేశాలకు పంపితే, జగన్ వారిని గంజాయిసాగుకి పరిమితం చేశాడు టీడీపీప్రభుత్వం గిరిజనవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారిని అన్నిరంగాల్లో ముందుండేలా ప్రోత్సహించింది. గిరిజన యువతకు ఉపాధికోసం యంత్రాలు, ట్రాక్టర్లు, కార్లు అందించింది. గిరిజనవిద్యార్థుల్ని ఉన్నత విద్యకోసం విదేశాలకు పంపింది. కానీ జగన్ వచ్చాక చంద్రబాబు గిరిజనుల కోసం అమలు చేసిన16 పథకాల్ని రద్దుచేశాడు. గిరిజనులంటే గంజాయిసాగుకి మాత్రమే పరిమితమనే ముద్రవేశాడు. దుర్మార్గపు ముఖ్యమంత్రి 4ఏళ్లలో ఒక్కగిరిజన యువకుడికి ఒక్కఉద్యోగంఇవ్వలేదు. ఒక్కరికి రూపాయి స్వయంఉపాధి రుణం ఇచ్చిందిలేదు. పాదయాత్రలో

**గిరిజన మహిళపై వైసీపీ కార్పొరేటర్ల అసభ్య ప్రవర్తన రాష్ట్రమంతా చూసింది**

నెల్లూరు మేయర్ గిరిజన మహిళ అయిన స్రవంతిపై వైసీపీ కార్పొరేటర్లు ఎంత అసభ్యంగా ప్రవర్తించారో రాష్ట్రమంతా చూసింది. ఉన్నత స్థానాల్లో ఉన్న గిరిజన మహిళలకు కూడా జగన్ ప్రభుత్వం న్యాయం చేయలేకపోతే ఎవరికి న్యాయం చేస్తుంది? పల్నాడుజిల్లా నకరికల్లులో గిరిజన మహిళను వైసీపీ నేత ట్రాక్టర్‌తో తొక్కించి చంపితే, ఇంతవరకు ప్రభుత్వం అతన్ని శిక్షించి, మృతురాలి కుటుంబానికి న్యాయం చేయలేదు. మాచర్ల సమీపంలోని అమపులో వైసీపీ కార్యకర్తలు గిరిజన మహిళను అత్యాచారం చేసి చంపేస్తే, వారిపై ఎలాంటి చర్యలు లేవు. ఇదీ జగన్ గిరిజనులకు చేస్తున్న న్యాయం. తన ప్రభుత్వంలో గిరిజనులకు బతికే హక్కులేదన్నట్టు ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నాడు. జగన్ ఇచ్చిన డిప్యూటీ సీఎం పదవి గిరిజనులకు ఏం ఒరగబెట్టలేదు. డిప్యూటీ సీఎం సాలూరు నియోజకవర్గానికి పరిమితమయ్యాడు తప్ప, గిరిజనుల సమస్యలు ఆలకించి, వారికి భరోసా ఇచ్చేపరిస్థితిలో లేడు. జగన్ ప్రభుత్వంలో ఎస్టీకమిషన్ అలంకార ప్రాయంగా మారింది.

గిరిజనులకు ఉచితవిద్యుత్ అన్న జగన్, ఇప్పుడు విద్యుత్ బిల్లులకట్టాల్సిందేనని వారిని వేధిస్తున్నాడు. 500జనాభా ఉన్న గిరిజనతండాలకు చంద్రబాబు రోడ్లువేస్తే జగన్ ఈ4ఏళ్లలో ఒక్కతండాకు కూడా రోడ్డువేసిందిలేదు. ఇతరకులాల్ని గిరిజనుల్లో చేరుస్తానంటున్న జగన్, అటు గిరిజనుల్ని, ఇటుఇతరవర్గాల్ని తనరాజకీయాల కోసం వాడుకోవడానికి కుట్రలు పన్నుతున్నాడు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు అంతంపలకాల్సిన సమయం వచ్చింది. ప్రతి గిరిజనుడు రోడ్డుపైకివచ్చి, జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలపై పోరాడాలి. గిరిజనులకోసం జగన్ వేస్తున్న కమిషన్లు అన్నీ ఉత్తుత్తివే. వాటితో గిరిపుత్రులకు ఒరిగేదేమీ లేదు. గిరిజనప్రతాపం ఎలా ఉంటుందో జగన్ ప్రభుత్వం త్వరలోనే రుచిచూస్తుంది." అని ధారునాయక్ తేల్చిచెప్పారు.

**గిరిజనుల్ని వంచించి, వారిని దోచుకుంటున్న జగన్ పై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి : దొన్నుదొర.**

"నాలుగేళ్ల జగన్ పాలన గిరిజనులకు తప్పుడుకేసులు, మోసం, ద్రోహాన్నే మిగిల్చింది.

గిరిజనుల జీవన ప్రమాణాలుపెంచి, ప్రతికుటుంబానికి పక్కాఇళ్లు కట్టిస్తానని, ప్రతిగిరిజన గ్రామానికి రోడ్లువేయించి, మంచినీరు అందిస్తానని, అర్హులైన ప్రతిగిరిజనుడికి పింఛన్ ఇస్తానని, గిరిజనకుటుంబాలకు ఉచితవిద్యుత్ ఇస్తానని చెప్పిన జగన్ ఒక్కహామీ నెరవేర్చకుండా వారిని దారుణంగా వంచించాడు. 85శాతం గిరిజనులు జగన్ ను నమ్మిమోసపోయారు. 4ఏళ్లలో జగన్ ఒక్కగిరిజన గ్రామానికి రోడ్డువేసిందిలేదు. వైద్యసేవలకోసం గిరిజనుల ఇప్పటికీ డోలీలనే నమ్ముకొని ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సరైన మంచినీరులేక రోగాల బారినపడుతున్నారు. గిరిజనులకు దక్కాల్సిన అటవీసంపదను జగన్, అతని ప్రభుత్వం కొల్లగొడుతోంది. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయనంత మోసం, దగాను గిరిజనులకు చేసిన జగన్ పై అట్రాసిటీకేసు ఎందుకుపెట్టకూడదని ప్రశ్నిస్తున్నాం.

**టిడిపి హయాంలో ప్రతి గిరిజన యువతకు న్యాయం చేసింది**

వైసీపీప్రభుత్వ చేతగానితనం, జగన్ ధనదాహానికి గిరిజనయువత బలైంది టీడీపీప్రభుత్వంలో గతంలో గిరిజనులకు అనేకపథకాలు అమలుచేసింది. ప్రతిగిరిజనుడుకి న్యాయంచేసింది. జగన్ గిరిజనులపై అక్కసుతోనే వారికిసంబంధించిన 16పథకాల్ని రద్దుచేశాడు. కొత్తపథకాలతో గిరిజనుల్ని ఆదుకోవాల్సిన జగన్, ఉన్న పథకాల్నిరద్దు చేయడం వారిని వంచించడంకాదా? చంద్రబాబు ప్రభుత్వం జీవో-3 తీసుకొచ్చి, గిరిజనయువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తే, దానిపై కొందరు సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. న్యాయస్థానంలో గిరిజనుల తరుపున వాదనలు వినిపించడానికి జగన్ ప్రభుత్వం న్యాయవాదిని నియమించ కుండా, కావాలనే గిరిజనులకు అన్యాయం చేసింది. జగన్ హాయాంలో గిరిజనయువత ఉపాధి లేక చదువుకున్న చదువుకి సరిపడిన ఉద్యోగంలేక కుటుంబాలు ఎలాపోషించు కోవాలో తెలియక నానా అగచాట్లు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం, జగన్ దోపిడీతో గిరిజనయువత పెడదోవపట్టి, చివరకు గంజాయి అమ్ముకునే దుస్థితికి వచ్చింది. జగన్ ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు రద్దు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా 17వేల మంది గిరిజనవిద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమ య్యారు. ఏకలవ్య గిరిజన పాఠశాలల్లో వసతులు కల్పించని జగన్, వాటికి రంగులేసి అంతా తానేచేసినట్టు దుష్ప్రచారం చేసుకుంటున్నాడు. చంద్రబాబు గిరిజన యువత ఉపాధికోసం ఏర్పాటుచేసిన స్టడీసర్కిళ్లను జగన్ రద్దు చేశాడు. ట్రైకార్ పథకంకింద టీడీపీప్రభుత్వంలో గిరిజన యువత కార్లు, ట్రాక్టర్లు, ఇతర యంత్ర పరికరాలతో స్వయంఉపాధి పొందారు. ఇలాంటి పథకాల్ని జగన్ తొలగించారు. గిరిజనులకు తీవ్ర అన్యాయంచేసిన జగన్మోహన్‌రెడ్డిని, అతనిప్రభుత్వాన్ని సాగనంపేందుకు రాష్ట్రంలోని గిరిపుత్రులంతా ఏకం కావాల్సిన సమయం వచ్చింది." అని దొన్నుదొర తేల్చిచెప్పారు.

చైతన్యరథం

# టీడీపీ పాలనలోనే కార్మికుల సంక్షేమం

- జగన్ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి కార్మికులకు పనుల్లేవ్
- చంద్రబాబు అధికారంలోకి రాగానే కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్





తెలుగుదేశం పార్టీ హయంలోనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం జరిగిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. విజయవాడ నగరం, అశోక్ నగర్‌లోని తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఎన్టీఆర్ జిల్లా) సభ్యులు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌ను మంగళవారం కలిసి భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. వినతి పత్రాన్ని తీసుకున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పందిస్తూ కార్మికుల న్యాయమైన కోర్కెలను కూడా జగన్ ప్రభుత్వం తీర్చడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి.బి. రాజు ఎమ్మెల్యే గద్దె రామమోహన్కు చెప్పారు. సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసే పథకాలను నిలుపువేస్తూ రాష్ట్ర పభ్రుత్వం 1214 జీ.వోను విడుదల చేసిందని రాజు చెప్పారు. జీవో నెంబరు 17 ద్వారా సంక్షేమ బోర్డు నిధులను నిలిపివేసి ఇతర పథకాలకు కార్మికుల సంక్షేమ నిధులను మళ్లీస్తోందని ఎ రాజు ఎమ్మెల్యే గద్దె రామమోహనక్కు తెలియజేశారు. సంక్షేమ బోర్డు నుంచి నిధులు రాకపోవడం వల్ల వేలాది మంది కార్మికులు పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకుని పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని యూనియన్ జిల్లా పధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు ఎమ్మెల్యే గద్దె రామమోహను వివరించారు. వైఎస్. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక, సిమెంట్, కంకర ఇతర నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల పనులు తగ్గిపోయి పక్క రాష్ట్రాలకు కార్మికులు వలసలు వెళుతున్నారని, కార్మికుల కుటుంబాలు గడవడం కూడా ఇబ్బందిగా ఉందని యూనియన్ నాయకులు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చెప్పారు.

జగన్మోహన్రెడ్డి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాల వల్ల రాష్ట్రంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణం ఆగిపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులకు పనులు లేవన్నారు. జగన్మోహన్రెడ్డి అధికారం చేపట్టిన రోజు నుంచి నేటి వరకు ఇసుక కొరతగానే ఉందన్నారు. మహిళలు ఇళ్లల్లో పనులు చేసి అక్కడి యజమానులు ఇచ్చే సద్ది అన్నం తెచ్చి కుటుంబసభ్యుల పొట్ట నింపుతున్నారని చెప్పారు. అరకొరగా సంక్షేమ పథకాలను ఇచ్చి అందరిని సంక్షేమం చేసేశానని ఆయన సొంత మీడియాలో జగన్మోహన్రెడ్డి పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు. అనాడు నందమూరి తారకరామారావు హయం నుంచి నారా చంద్రబాబు నాయుడు పాలనలో కూడా కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేశామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వారితో చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే కార్మికుల సమస్యలు అన్ని తీర్చి కార్మిక సంక్షేమ రాజ్యం తెచ్చుకుందామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హామీ ఇచ్చారు. యూనియన్ కమిటీ సభ్యులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు. గద్దె రామ్మోహనను కలిసిన వారిలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఎస్.వి.జ కృష్ణారావు, పి. కరీముల్లా, ఓ. రాంబాబు, వరసా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అడుగడుగునా బీసీలను అణగదొక్కుతున్న జగన్

### వీరంకి వెంకట గురుమూర్తి



జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో బీసీలను అడుగడుగునా అణగదొక్కాడని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్లు దారి మళ్లించి సబ్ ప్లాన్ అనే పదాన్ని అవమానించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పించే రిజర్వేషన్లను 10 శాతం కుదించి 16,800 రాజ్యాంగ బద్ధ పదవులు దూరం చేశారు. 26 మంది బీసీ నేతలని జగన్ రెడ్డి ముఠా గొంతులు కోసి చంపుతుంటే ఈశ్వరయ్య ఎక్కడున్నాడని ఎద్దేవా చేశారు. 750 మందిపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టారు. వేలాది మంది బీసీలపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డారు. బీసీలపై ఇంత అరాచకం జరుగుతుంటే జస్టిస్ ఈశ్వరయ్య గుడ్డి గాడిద పళ్ళు తోముతున్నాడా.? రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న ఊచకోతను ఏనాడు ప్రశ్నించని జస్టిస్ ఈశ్వరయ్య ఇప్పుడు ఎన్నికల ముందు బీసీలను మరోసారి నయవంచన చేసేందుకు పావుగా మారాడు. బీసీలకు స్వయం ఉపాధి కల్పించి సొంత కాళ్లపై నిలబడేలా చేసే సంక్షేమ పథకాలను రద్దు చేసినందుకా జగన్ రెడ్డిని ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తున్నా రు. బీసీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, విదేశీ విద్య వంటి విద్యా పథకాలు దూరం చేసినందుకా జగన్ రెడ్డికి జస్టిస్ ఈశ్వరయ్య ఊడిగం చేస్తున్నాడు. జగన్ రెడ్డి బీసీలను ఏం ఉద్ధరించాడని బీసీ మహాసభకు ఆహ్వానిస్తున్నారు. జస్టిస్ ఈశ్వరయ్య నిజంగా ఒక బీసీ బిడ్డ అయితే... బీసీల బ్రతుకుల్ని ఛిద్రం చేస్తున్న జగన్ రెడ్డికి వంత పాడడు. జగన్ రెడ్డి ఇలాంటి మహాసభలు ఎన్ని పెట్టినా, బీసీలకు ఎన్ని తాయిలాలు వేసిన 2024 ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపేది బీసీలే అని వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు.

## మాదిగల ఆత్మీయ సదస్సుకు నరసరావుపేట కార్యకర్తల సంఘీభావం

-నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట మాదిగ సోదరులు రాష్ట్ర పార్టీ నాయకత్వం పిలుపు మేరకు మంగళవారం నాడు మాదిగ సోదరుల ఆత్మీయ సమావేశానికి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం చేరుకున్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా టీడిపి ప్రధాన కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ కొట్టా కిరణ్ సారధ్యంలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ మాదిగల సదస్సుకు నరసరావుపేట మాదిగ సోదరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. జై చదలవాడ, జై జై చదలవాడ,చంద్రబాబు బాబు నాయకత్వం వర్ధిల్లాలి. తెలుగుదేశం పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ.....డాక్టర్ చదలవాడ ఫ్లెక్సీలతో,పసుపు జెండా మీద అరవింద బాబు ఫోటోలతో అశ్వద్ధామకు ఎదురే లేదు నరసరావుపేటలో అరవింద బాబుకు తిరుగే లేదంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శీలు బాబు రావు,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

